بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **10**
సంచిక : **39**
వార్షిక చందా 600/-రూ॥

**25 సెప్టెంబర్ 2025 క్రీ, శ. 25 తబూఖ్ 1404 హి, శ.**
**02 రబీఉస్సాని 1447 హి,ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تَاۡکُلُوۡۤا اَمۡوَالَکُمۡ بَیۡنَکُمۡ بِالۡبَاطِلِ
وَتُدۡلُوۡا بِہَاۤ اِلَی الۡحُکَّامِ لِتَاۡکُلُوۡا فَرِیۡقًا مِّنۡ
اَمۡوَالِ النَّاسِ بِالۡاِثۡمِ وَاَنۡتُمۡ تَعۡلَمُوۡنَ

**అనువాదం:** మీ సంపాదననే మోసముతో, అబద్ధములాడి మీలో మీరు ఎదుర్కొని కబళించవలదు. తెలిసి తెలిసి ఇతరుల సంపదలో నుండి కొంత ధనములోని కొంత భాగము తినుటకు మీ దుష్కృత్యములను దాచుటకు అధికారులకు లంచము ఇవ్వవలదు.

**(బఖరహ్:189)**

**ఆ ఆర్తనాధాలు, ఆ రోధనలలో ఎంతటి పదునైన ఖడ్గపు శక్తి దాగి యున్నదో ఇప్పుడు ఆలోచించండి!. హత్య చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న ఉమర్ లాంటి వ్యక్తిని కూడ ఆ శక్తి తనకు తాను అర్పించుకునేలా చేసింది. ఇలాంటి భక్తి పరవశంలో ఖడ్గం, కత్తుల కంటే ఎక్కువగా పనిచేయు మహత్తరమైన శక్తి ఉంటుంది.**

---

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

**(గత సంచిక తరువాత)** హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ దుఆలను విన్నప్పుడు నా హృదయం ముక్కలైనట్లుగా అనిపించింది. చివరికి ఆ దుఆల ప్రభావం వలన నా చేతిలో నుండి ఖడ్గం జారి పడిపోయింది. ఆ స్థితిని చూసి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులు. తప్పకుండా ఒకరోజు విజయాన్ని సాధిస్తారు అని అర్థం చేసుకున్నాను. కాని తుచ్ఛ మనస్సు చాలా చెడ్డది. హుజూర్ (స) నమాజ్ చదివి, తిరిగి వెళ్ళిపోసాగారు. నేను అలాగే వారిని వెంబడించాను. నా అడుగుల చప్పుడు హుజూర్ (స) కు వినిపించింది. అది అర్థరాత్రి. "ఎవరు?" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించారు. అందుకు నేను "ఉమర్ " అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ (స) "ఓ ఉమర్! నీవు పగలు వెంబడించడం, రాత్రివేళ వెంబడించడం వదలడం లేదు కదా!" అని అన్నారు. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర ఆత్మ యొక్క సువాసన పరిమళించింది. హుజూర్ (స) ఎక్కడ శపిస్తారో అని నా మనస్సు కలవర పడింది. అందుకే నేను "ఓ మహానుబావుడా! నన్ను శపించకుము " అని విన్నవించుకున్నాను.

హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ సమయం, ఆ కాలం నేను ఇస్లాంను స్వీకరించునట్టివి. అందుకే అల్లాహ్ తాలా కల్పించిన భాగ్యము వలన నేను ముసల్మానుడిని అయ్యాను.

ఆ ఆర్తనాధాలు, ఆ రోధనలలో ఎంతటి పదునైన ఖడ్గపు శక్తి దాగి యున్నదో ఇప్పుడు ఆలోచించండి!. హత్య చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న ఉమర్ లాంటి వ్యక్తిని కూడ ఆ శక్తి తనకు తాను అర్పించుకునేలా చేసింది. ఇలాంటి భక్తి పరవశంలో ఖడ్గం, కత్తుల కంటే ఎక్కువగా పనిచేయు మహత్తరమైన శక్తి ఉంటుంది. ఏది ఏమైనప్పటికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మక్కా జీవిత కాలం సంకీర్తణలను బహిర్గతం చేయునట్టి కాలం. అందుకే మక్కాలో ప్రేమపూర్వక జీవనంను జీవించిచూపారు. తమను తాము మట్టిలో కలుపుకున్నారు. వేలాది మరణాలకు తామంతట తాము బలి అయ్యారు. అట్టి ఉత్సాహం, విధేయత, వినమ్రత, విన్నపాలు మరియు విలాపనలను అల్లాహ్ తప్ప మరెవరు అంచనా వేయలేరు. అట్టి మరణాలను స్వీకరించిన తరువాత, లక్షలాది మృతులకు జీవం పోసే, జనులందరిని ఏకం చేసే శక్తిసామర్థ్యములు గల జీవితం హుజూర్ (స)కు లభించింది. నేటి వరకు తమకున్న దైవశక్తి ప్రభావంతో కోట్లాది మంది మృతులను సజీవులుగా చేస్తున్నారు, ప్రళయ దినం వరకు చేస్తూ ఉంటారు. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 64-65, ఎడిషన్ 2018, ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

عَنۡ اَبِیۡ ہُرَیۡرَۃَ رَضِیَ اللّٰہُ عَنۡہُ عَنِ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ قَالَ: اِنَّ الدِّیۡنَ یُسۡرٌ وَلَنۡ یُّشَادَّ الدِّیۡنَ اَحَدٌ اِلَّا غَلَبَہٗ فَسَدِّدُوۡا وَقَارِبُوۡا وَاَبۡشِرُوۡا وَاسۡتَعِیۡنُوۡا بِالۡغَدۡوَۃِ وَالرَّوۡحَۃِ وَشَیۡءٍ مِّنَ الدُّلۡجَۃِ

(بخاری کتاب الایمان باب الدین یُسرٌ)

■ హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ధర్మము చాలా సులువైనది. కాని ఎవరైతే ధర్మమును తన ఆధీనంలోకి తీసుకోవాలని, దానిపై విజయాన్ని సాధించాలని ఆశించినచో, అతడు తన ప్రయత్నంలో ఎన్నడు విజయాన్ని సాధించలేడు. అందుకే మధ్య మార్గమును అనుసరించవలెను. సులభమైన మార్గములకు అతి సమీపంలో ఉండుము. ప్రజలకు శుభవార్తను అందించుము. ఉదయం, సాయంత్రం, రాత్రివేళ కొంత భాగాలలో (నవాఫిల్ చదువుతూ) అల్లాహ్ సహాయంను ఆర్జించుము.

**అందుకే ఇస్లాం ప్రతి వ్యక్తికి తన సంపదలో ఒక భాగాన్ని తప్పకుండా జకాత్ రూపంలో చెల్లించ వలెనని ఆదేశించింది. తద్వారా ప్రభుత్వం ఆ చెల్లింపులతో మానవజాతి ఉమ్మడి అవసరాల న్నింటిని తీర్చుటకు ఖర్చు చేయును.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అల్ మోమినూన్ అధ్యాయపు 5వ సూక్తి **వల్లజీన హుం లిజ్జకాతి ఫాయిలూన్** ని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

మరల ఇలా తెలుపడం జరిగింది. ఒక విశ్వాసి ఈ స్థాయి నుండి అభివృద్ధి చెందుతూ తన ధనమును పేదల అభివృద్ధి కోసం నిరంతరం ఖర్చు చేయి స్థాయికి చేరుకుంటాడు. నిజానికి ఇస్లాం యొక్క సిద్ధాంతం ఏమిటనగా, ఈ ప్రపంచంలో ఉన్న సంపదలన్నింటిని అల్లాహ్ తాలా మానవ జాతి ఉమ్మడి ప్రయోజనాల కోసం సృష్టించాడు. ఏ వ్యక్తి వ్యక్తి గత ప్రయోజనాల కోసం ప్రత్యేకించలేదు. మరోవైపు చూసినచో ప్రపంచంలో సంపాదించే అన్ని రకాల సంపదలన్నియు ఇతరుల సహాయ సహకారాలతోనే సంపాదించడం జరుగుతుంది. కూలి వారి కూలిని చెల్లించిన తరువాత కూడ ధనవంతుని సంపదలో కూలి వారి హక్కు ఉంటుంది. అందుకే ఇస్లాం జకాత్ చెల్లించమని ఆదేశిస్తుంది. తద్వారా మానవుని సంపద ఇతరుల హక్కుల నుండి పవిత్రం చేయబడుతుంది. ఉదా॥ ఒక గని యజమాని ఒకవేళ తన గనిలో పనిచేసే కూలీలందరికి వారి వారి పూర్తి స్థాయి కూలీని చెల్లించినప్పటికి ఆ చెల్లింపు కేవలం కూలీ వేతనమే అనబడుతుంది. నిజానికి ఇస్లాం బోధనల ప్రకారంగా ఆ కూలీలు కూడ ఆ గనిలో భాగస్వాములే అవుతారు. అందుకే కూలీ చెల్లించినప్పటికి కూడ కూలీలకు ఉన్నటు వంటి భాగస్వామ్యపు హక్కు మిగిలే ఉంటుంది. ఆ హక్కును చెల్లించు విధానం ఏమిటనగా, ఆ కూలీలకు కొంచం ఎక్కువ మొత్తంలో చెల్లించవలెను. ఈ విధానంలో అక్కడ పని చేస్తున్న వారి హక్కు నెరవేర్చబడుతుంది కాని, వారి వలే భాగస్వామ్యపు హక్కు కల్గిన మిగిలిన ప్రజలు తమ హక్కును కోల్పోతారు. అందుకే ఇస్లాం ప్రతి వ్యక్తికి తన సంపదలో ఒక భాగాన్ని తప్పకుండా జకాత్ రూపంలో చెల్లించ వలెనని ఆదేశించింది. తద్వారా ప్రభుత్వం ఆ చెల్లింపులతో మానవజాతి ఉమ్మడి అవసరాల న్నింటిని తీర్చుటకు ఖర్చు చేయును. అంతేగాకుండా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కనుగొనబడిన ప్రతి గని యొక్క 5 వంతు ప్రభుత్వానికి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ ధనమును పేదల కోసం ఖర్చు చేస్తుంది. ఈ విధముగా ఇస్లాం మానవ జాతికి భూమిపై ఉన్నటు వంటి హక్కును కాపాడింది. అదే విధముగా ఒక భూస్వామి తన భూమిలో కష్టపడి తన కోసం ధాన్యమును పండించుకుంటాడు. అయినా కూడ అతడు మానవ జాతి మొత్తానికి ప్రయోజనం చేకూర్చు నేల నుండి లాభం పొందుతున్నాడు కావున అతడు తన సంపదలో నుండి కూడ ఒక భాగాన్ని తప్పకుండా ప్రభుత్వానికి చెల్లించాలి. ఫలితముగా ఆ భాగాన్ని మానవ జాతి ప్రయోజనాల కోసం ఖర్చు చేయబడుతుంది. వ్యాపార పరిస్థితి కూడ ఇలాంటిదే. వ్యాపారం చేయువారు బాహ్యాముగా తన పెట్టుబడితోనే వ్యాపారం చేస్తారు. కాని అతని వ్యాపారం దేశ శాంతి భద్రతల వలనే కొనసాగుతుంది. ప్రతి పౌరుడు దేశ శాంతి భద్రతల కోసం కృషి చేస్తుంటాడు.

అందుకే అలాంటి వారి హక్కులను చెల్లించడానికి వ్యాపార లాభంపై కూడ ఇస్లాం జకాత్‌ను విధించింది. తద్వారా ఆ నగదులో ఇతరులకు ఉన్నటు వంటి హక్కు చెల్లించబడును. ప్రభుత్వం ఇలాంటి మొత్తం ధనమును మానవ జాతి మనుగడకు దోహద పడునట్టి ఉమ్మడి ప్రయోజనాలను కల్పించడం కోసం, అవసరాలను తీర్చడం కోసం ఖర్చు చేస్తుంది.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పేజి 127-128, ప్రచురణ ఖాదియాన్ 2010)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత ఆదివారం, అల్లాహ్ దయతో, యు.కె. వార్షిక సభ ముగిసింది. ఈ మూడు రోజులు గొప్ప అనుగ్రహాల రోజులు కావడంతో పాటు అల్లాహ్ దయను ప్రదర్శించాయి. ఈ మూడు రోజులలో అల్లాహ్ తన లెక్కలేనన్ని కృపలను మనకు ప్రసాదించెను. సభలను అన్ని విధాలుగా ఆశీర్వదించెను. సభ విజవంతంగా ముగిసింది. అల్లాహ్ దయతో, వాతావరణం కూడా బాగుండెను. అన్ని కార్యక్రమాలు చాలా శుభప్రదంగా ముగిశాయి.

---

ఇక్కడ, పాల్గొన్న వారందరూ అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొవడంతో పాటు ఇక్కడ పనిచేస్తున్న సేవకులకు కూడా కృతజ్ఞతలు చెప్పాలని గుర్తుంచుకోవాలి. అల్లాహ్ సేవకులకు పనులను ఎలా సులభతరం చేసాడో అనే విషయాలకు కృతజ్ఞత తెలుపుకోవలెను. వారి ఇబ్బందులను తొలగించి, వారు చేసే ప్రతి పనిని మెరుగుపరిచి, వీలైనంత ఎక్కువ మందికి సేవ చేయడానికి వీలు కల్పించి, పాల్గొనేవారికి మరింత మెరుగైన సౌకర్యాలను అందించబడెను.

---

ఇదేవిధంగా, ఈ జమాఅత్‌లో కొత్తగా చేరినవారు లేదా మొదటిసారి ఇక్కడికి వస్తున్నవారు కూడా ప్రోత్సహం పొందుతారు. వారు తమను ఎలా గౌరవంగా మరియు ఆతిథ్యంతో చూస్తున్నారో, ఇక్కడి ప్రజలు తమతో ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తారు.

---

బ్రెజిల్‌కు చెందిన ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు యోరాముర మాట్లాడుతూ, ఈ సమావేశంలో ఇస్లాం వివేకపరమైన బోధనల గురించి తెలుసుకుని నేను చాలా ఆనందం కలిగిందని చెప్పారు. ప్రార్థనలను చూడటం చాలా స్ఫూర్తిదాయకంగా ఉండెను. పఠించబడిన పద్యాలు నా హృదయాన్ని తాకాయి. ఇది నాకు మరపురాని అనుభవం, ఆతిథ్యం గురించి ఆ కాలపు ఖలీఫా ప్రసంగం కూడా నన్ను ఆకట్టుకుంది, ఇది తాత్కాలిక ఏర్పాటు అని, నలభై ఆరు వేల మంది ఇక్కడ గుమిగూడారని నేను ఆశ్చర్యపోయాను.

---

బల్గేరియాకు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన ఒకరు ఎవెలినా గారు కూడా ఇలా అన్నారు. నా ఇంట్లో నేనే అహ్మదీని అని ఆమె చెప్పారు. నేను అహ్మదీయత్‌ను చాలా లోతుగా అధ్యయనం చేసాను, మూడు సంవత్సరాల పరిశోధన తర్వాత దానిని అంగీకరించాను. ఇది యె.కె.లో నా మొదటి సభ. ఇది చాలా ఆధ్యాత్మిక సభ. ఖలీఫతుల్ మసీహ్ హాజరై ప్రసంగించే యు.కె. సభ చూసే అవకాశం కోసం నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్నప్పటికీ, ఈ అనుగ్రహ దినాలలో, నేను అసమానమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అనుభవించానని, దానిలో భాగం కావడం నా అదృష్టమని ఆమె చెప్పింది.

---

కజకిస్తాన్ నుండి వచ్చిన ఒక జమాఅతేతర మహిళ సలేహ్ సాహిబా గారిట్లనిరి. నేను కజకిస్తాన్ నుండి వచ్చానని, నేను సభకు హాజరు కావడం ఇది మొదటిసారి అని చెప్పారు. నాకు అనేక ప్రాపంచిక కార్యక్రమాలు, సమావేశాలకు హాజరయ్యే అవకాశం లభించింది, కానీ ఇక్కడ పాల్గొనేవారి సంఖ్య నన్ను చాలా ఆకట్టుకుంది.

---

అల్లాహ్ దయవల్ల, మనం వారందరినీ కలిపితే, ఈ వార్త దాదాపు 100 మిలియన్ల మందికి చేరింది. ప్రసిద్ధ మీడియా సంస్థలు ఐ.టి.వి. ఉంది ఎల్.బి.సి. ఉంది. ది టైమ్స్ ఉంది. ది గార్డియన్ టెలిగ్రాఫ్, డైలీ మెయిల్, ఇండిపెండెంట్ బి.బి.సి., అల్ అరబి ట్వంటీ వన్, డైలీ ఎక్స్‌ప్రెస్ లండన్ ఈవినింగ్ స్టాండర్డ్, న్యూ అరబ్ ఉన్నాయి. వార్తలను అందుకున్న అనేక ఇతర మీడియా సంస్థలు కూడా ఉన్నాయి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 ఆగష్టు 2025, ( 01 జహూర్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత ఆదివారం, అల్లాహ్ దయతో, యు.కె. వార్షిక సభ ముగిసింది. ఈ మూడు రోజులు గొప్ప అనుగ్రహాల రోజులు కావడంతో పాటు అల్లాహ్ దయను ప్రదర్శించాయి. ఈ మూడు రోజులలో అల్లాహ్ తన లెక్కలేనన్ని కృపలను మనకు ప్రసాదించెను. సభలను అన్ని విధాలుగా ఆశీర్వదించెను. సభ విజవంతంగా ముగిసింది. అల్లాహ్ దయతో, వాతావరణం కూడా బాగుండెను. అన్ని కార్యక్రమాలు చాలా శుభప్రదంగా ముగిశాయి. సభల ప్రధాన కార్యకలాపాలతో పాటు, అంటే ప్రసంగాలు, ఇతర కార్యక్రమాలతో పాటు, ప్రచారం, సమాచార పరంగా వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు కూడా అల్లాహ్ దయతో ముస్లిమేతరులపై చాలా మంచి ప్రభావాన్ని చూపాయి. చాలా మంది అహ్మదీలు తమ జ్ఞానాన్ని మరింత పెంచుకోగలిగారు. అదేవిధంగా, ఎమ్.టి.ఏ. కూడా వివిధ సమాచార కార్యక్రమాలను ప్రదర్శించింది. సమావేశం యొక్క కార్యకలాపాల మధ్య విరామాలలో విజ్ఞానపూర్వక కార్యక్రమాలను ప్రసారం. ఇది ప్రజలపై చాలా మంచి ప్రభావాన్ని చూపింది. ఇతర దేశాలలో కూర్చున్న అహ్మదీలు కూడా దీన్ని చాలా ఇష్టపడ్డారు. ఇందులో కూడా చాలా కొత్త విషయాలు తెలిసినవి. ఇదే విధంగా ఈసారి ఎమ్.టి.ఏ. ఈ సభలను ప్రపంచంలోని దాదాపు యాభై ఆరు దేశాలలోని నూట పంతొమ్మిది కేంద్రాలతో అనుసంధానించింది. ఈ సంబంధం ద్వారా, రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూడగలిగారు. మేము వారిని ఇక్కడి నుండి చూడగలిగాము మరియు వారు అక్కడి నుండి మమ్మల్ని నేరుగా చూస్తుండి. వారు వింటున్నది టీవీ ప్రసారాలు మాత్రమే కాదు, చాలా లోతైన, మంచి ప్రభావాన్ని చూపిన ప్రత్యక్ష సంప్రదింపులు ఏర్పాటైనవి. ఈ ప్రభావాన్ని ఇక్కడ ఉన్న ప్రజలు మాత్రమే అనుభవించలేదు. ఇక్కడి ప్రజలు కూడా దీన్ని చాలా ఇష్టపడ్డారు, కానీ వివిధ దేశాలలో కూర్చున్న శ్రోతల భావోద్వేగాలు, భావాలు కూడా ఒకేలా ఉన్నాయి, వారు సభ ప్రాంగణంలోనే కూర్చొని సభలను వింటున్నట్లు ఉండెను. కాని వారు వేల మైళ్ల దూరంలో కూర్చొని ఉండిరి. కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ఈ మార్గం ద్వారా సభలను వినడానికి అవకాశం ఇచ్చాడు, తద్వారా వారు ఇక్కడ ఉన్నట్లు భావించారు. కాబట్టి ఇది కూడా అల్లాహ్ అహ్మదీయ సమాజానికి ప్రసాదించిన గొప్ప అనుగ్రహాలలో ఒకటి, ఈ కొత్త ఆవిష్కరణల ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అహ్మదీలు ఒకచోట చేరారు. ఒకే సమాజంగా మారిన ఈ దృశ్యం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ఈసారి, సాధారణంగా ఏర్పాట్లు కూడా గత సంవత్సరాల కంటే చాలా మెరుగ్గా ఉన్నాయి. చాలా మంది దీనిని వ్యక్తం చేశారు. వివిధ దేశాలలో హాజరైన వారు, టీవీలో కార్యక్రమాన్ని చూసిన వారు కూడా ఇలానే పేర్కొన్నారు. ఒక ప్రత్యేక వాతావరణం ఉండెను. ఇదంతా అల్లాహ్ ప్రత్యేక కృప, ఇవి అల్లాహ్ ప్రత్యేక అనుగ్రహాలు సభలకు అందుతున్నాయని అందరూ అసాధారణంగా భావించారు. అల్లాహ్ మీరు అతని కృతజ్ఞతగల సేవకులుగా ఉండాలని, మీరు కృతజ్ఞతతో ఉన్నప్పుడు, నేను మిమ్మల్ని నా కృపలతో ఎక్కువ అనుగ్రహిస్తాను, మీపై మరింత కృపను కురిపిస్తాను అని అల్లాహ్ సూచించెను. లయిన్ షకర్‌తుమ్ లఅజీదన్నకుమ్ అనగా మీరు కృతజ్ఞత తెలిపితే, కృతజ్ఞులుగా ఉంటే నేను మీకు మరింత ప్రసాదింతును.

కావున అల్లాహ్ అనుగ్రహాలకు వారసులుగా మారడానికి కృతజ్ఞత తెలుపవలసిన అవసరముంది. అల్లాహ్ తన గురించి ఇన్నల్లాహ షాకిరున్ అలీమ్ అని చెప్పుకొనెను. అల్లాహ్ సత్కర్మలను ఆమోదించు వాడు. అల్లాహ్‌కు కృతజ్ఞత

అనే పదాన్ని ఉపయోగించినప్పుడు, మానవుల సత్కర్మలను ఆమోదించువాడనే అర్థంలో ఉపయోగిస్తారు. కాబట్టి అల్లాహ్ కృతజ్ఞత కలిగిన వారిని విలువైనవారిగా భావిస్తాడు. ఈ కృతజ్ఞత ఫలితంగా, అల్లాహ్ వారిని మరింతగా కరుణిస్తూనే ఉంటాడు. అల్లాహ్ యజమాని, కాబట్టి తన సేవకులకు కృతజ్ఞతలు చెప్పడం అవసరం లేదు, కానీ దానిని అభినందించడం అంటే సేవకులు చూపిస్తున్న కృతజ్ఞతను అభినందించడం. కావున అతనికి సర్వ తెలుసు. నిజంగా కృతజ్ఞత ఉన్నవారెవరో అల్లాహ్‌కు తెలుసు. కృతజ్ఞత నిజమైనది అయితే, అతను మరింతగా ఆశీర్వదిస్తూనే ఉంటాడు. ఇవి కేవలం మాటలు కాకూడదు, నిజంగానే కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి. ఈ భావాన్ని అల్లాహ్ తన కృప ద్వారా మన జమాఅత్‌లో చాలా సృష్టించాడు. అల్లాహ్ దానిని పెంచుతూనే ఉండుగాక!

ఇక్కడ, పాల్గొన్న వారందరూ అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవడంతో పాటు ఇక్కడ పనిచేస్తున్న సేవకులకు కూడా కృతజ్ఞతలు చెప్పాలని గుర్తుంచుకోవాలి. అల్లాహ్ సేవకులకు పనులను ఎలా సులభతరం చేసాడో అనే విషయాలకు కృతజ్ఞత తెలుపుకోవలెను. వారి ఇబ్బందులను తొలగించి, వారు చేసే ప్రతి పనిని మెరుగుపరిచి, వీలైనంత ఎక్కువ మందికి సేవ చేయడానికి వీలు కల్పించి, పాల్గొనేవారికి మరింత మెరుగైన సౌకర్యాలను అందించబడెను.

ఈ సంవత్సరం, అల్లాహ్ దయవల్ల, నేను ఇంతకు ముందు గత జల్సా చివరి రోజున చెప్పినట్లుగా, నలభై ఆరు వేలకు పైగా హాజరయ్యారు, కానీ లజ్నా యొక్క తరువాతి నివేదిక ప్రకారం, వారి సంఖ్య సరిగ్గా లెక్కించబడలేదు, తరువాత వారు పంపిన వారి సంఖ్య నివేదికను కూడా కలుపుకుంటే, మొత్తం పురుషులు మరియు స్త్రీల సంఖ్య యాభై వేలు అవుతుంది, ఎందుకంటే మేము ఇరవై ఐదు వేల మంది అని వారు అంటున్నారు. కాబట్టి, హాజరైన ఈ యాభై వేల మంది అల్లాహ్ సేవకుల ద్వారా వారికి సౌకర్యాలను ఎలా సృష్టించాడో అందుకు కృతజ్ఞత తెలుపుకోవలెను. వారు రవాణా విషయంలో ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు, ఆహారం విషయంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు, జల్సా కార్యక్రమాన్ని వినడంలో ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు, వారి వివిధ ఇతర అవసరాలు తీర్చబడ్డాయి. వసతి కూడా ఏర్పాటు కూడా చలా చక్కగా చేయబడింది. కావున అతిథులు జమాఅత్ నివాసాలలో ఉన్నప్పుడు, వారికి కూడా మంచి ఏర్పాట్లు చేయబడ్డాయి. కాబట్టి, అల్లాహ్ దయతో జరిగిన ఈ పనులన్నీ మన స్వంత యోగ్యతలు కావు, కేవలం అల్లాహ్ అనుగ్రహమే. సేవకులు కూడా కృతజ్ఞతతో ఉండాలి, ఎందుకనగా అల్లాహ్ మనకు ఈ అవకాశాన్ని ఇచ్చి, తమ పనులలో మెరుగైన ఫలితాలను ఇచ్చినందుకు కూడా వారు కృతజ్ఞత తెలుపుకోవలెను. పాల్గొన్న వారు కూడా అల్లాహ్ వారికి సౌకర్యాలను చక్కగా అందించినందుకు కృతజ్ఞత తెలుపుకోవలెను. వివిధ శ్రేణులు మరియు విద్యా స్థాయిల నుండి లెక్కలేనంత మంది అల్లాహ్ కొరకు పగలు మరియు రాత్రి స్వచ్ఛందంగా తమ విధులను నిర్వర్తించారు. వివిధ రంగాలలో, నేను చెప్పినట్లుగా, పురుషులు మరియు మహిళల సభల ప్రాంగణాలలో, వేలాది మంది పిల్లలు, బాలికలు, బాలురు మరియు పురుషులు సేవకులుగా ఉండిరి. వారందరూ నిస్వార్థంగా సేవ చేయగలిగారు. ఈ సేవకులందరూ పాల్గొన్న వారి కృతజ్ఞతకు అర్హులు.

ఇదేవిధంగా, కెనడా మరియు ఆస్ట్రేలియా నుండి పెద్ద సంఖ్యలో యువకులు వచ్చారు. వారు సభకు ముందు, సభ సమయంలో, దాని తర్వాత సభ వైండ్‌అప్‌లో సహాయం చేస్తున్నారు. అల్లాహ్ వారందరికీ ప్రతిఫలం ఇవ్వుగాక. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన దాసులతో ఒక హదీసులో ఇలా పేర్కొన్నాడు, నా ఫలానా దాసుడు మీకు సహాయం చేసాడు మరియు మీరు అతనికి కృతజ్ఞతలు చెప్పలేదు అప్పుడు సేవకుడు ఇట్లనును. ఓ అల్లాహ్, నువ్వు నాకు సహాయం చేసాను మరియు నేను నీకు కృతజ్ఞతలు చెప్పాను చెప్పును ఉంటాను. అల్లాహ్, లేదు, నేను ఈ సేవకుడి ద్వారా మీపై ఉపకారం చేసాను తద్వారా మీ పని పూర్తయింది అని అంటాడు. కావున ఈ సేవకుడికి కృతజ్ఞతలు చెప్పడం కూడా అనివార్యం.

కాబట్టి అల్లాహ్ తన సేవకుల పనిని ఎంతగానో విలువైనదిగా భావిస్తాడు, అతను "వారికి ధన్యవాదాలు" తెలుసమని అని అంటాడు. అన్ని వైపుల నుండి కృతజ్ఞత వ్యక్తమయ్యే విధంగా పూర్తి కృతజ్ఞతా వాతావరణం ఏర్పడేలా మనం అల్లాహ్ సేవకులకు కృతజ్ఞత తెలుపవలెనని కూడా అల్లాహ్ తఆలా కోరుకుంటున్నాడు దీనిని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఈ సేవకులందరూ నేను చెప్పినట్లుగా, కృతజ్ఞత పొందుటకు అర్హులు. ఇది జమాఅత్‌లో లేని వారిపై కూడా ఇది గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. వారి ఉత్సాహాన్ని చూసినందున వారిపై మంచి ప్రభావం పడుతుంది. పిల్లలు కూడా తమ విధులను నిర్వహిస్తున్నారు, నీళ్ళు అందిస్తున్నారు, రొట్టెలు చేయడం, ఆతిథ్యం ఇవ్వడం, వివిధ ప్రదేశాలను శుభ్రం చేయడం మొదలైన వాటిని ఆనందంగా ఎలా చేస్తున్నారో చూసి వారు ఆశ్చర్యపోతారు. ఇక్కడికి వచ్చిన అతిథుల నుండి చాలా ఎక్కువ అభిప్రాయాలు మనకు అందినవి. వివిధ విధులు నిర్వహిస్తున్న వారిని, వారేమి చేస్తారో మేము అడిగాము. వారు పనిచేసే పనులను బట్టి వారేదో కూలీ పనులు చేస్తారని మేము అనుకున్నాము. ఒకరు నేను ఒక సంస్థలో అధికారినని, మరొకరు నేను బోధిస్తున్నానని, ఇంకొకరు నేను పిహెచ్‌డి విద్యార్థినని, మరొకరు పిహెచ్‌డి డిగ్రీ పొందానని చెప్పారు. కావున హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయడానికి, అల్లాహ్ ప్రసన్నతను పొందడానికి తమను తాము సమర్పించుకునే ఇటువంటి భావమున్న వ్యక్తులు ఉన్నారు.

కావున ఇందులో పాల్గొన్న వారందరూ ఈ వ్యక్తులకు కృతజ్ఞత తెలుపుకోవెలను, కార్మికులు కూడా ఏడాది పొడవునా జమాత్ సందేశాన్ని బోధించడానికి లేదా తెలియజేయడానికి అవకాశం లభించకపోయినా, సభలలో తమ విధులను నిర్వర్తిస్తూ వేర్వేరు వ్యక్తులను కలుస్తున్నందుకు కృతజ్ఞత తెలుపుకోవెలను. ముస్లిమేతరులు కూడా ఇక్కడికి వస్తారు. వివిధ దేశాల నుండి ప్రజలు జమాత్‌తో ప్రారంభ పరిచయం కలిగి ఉంటారు. వారు చెప్పుకునే విధంగా ఆచరిస్తున్నారా లేదా అని చూడటానికి వీరిక్కడికి వస్తారు. వివిధ వృత్తులకు చెందిన ఈ సేవకులు ఈ విధంగా పనిచేస్తున్నప్పుడు మరియు ప్రతి ఒక్కరూ ఒక సాధారణ కార్మికుడి వలె పని చేస్తున్నప్పుడు, వారిని చూడటం వలన వారిపై గొప్ప ప్రభావం పడుతుంది. వారు చేస్తున్న ఒక నిశ్శబ్ద ప్రచారం ఇది. ఇలా వ్యక్తపరుస్తున్న లెక్కలేనన్ని ఉదాహరణలు వస్తున్నందున నేను కొన్ని ఉదాహరణలను ప్రస్తావింతును. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రజల హృదయాలను ఎలా ప్రభావితం చేస్తాడనే దానిపై చాలా మంది తమ అభిప్రాయాన్ని నాకు పంపుతున్నారు. వారు సభ ప్రసంగాల ద్వారా ప్రభావితమైన విధంగానే, వారు మన కార్మికుల చర్యలు మరియు పిల్లల ప్రవర్తన ద్వారా కూడా ప్రభావితమవుతారు. కాబట్టి ఇది అహ్మదీయ సమాజం ద్వారా ప్రజలకు చేరుతున్న మౌన ప్రచారం, ఇస్లాం నిజమైన సందేశం. ఇది

ఇదేవిధంగా, ఈ జమాఅత్‌లో కొత్తగా చేరినవారు లేదా మొదటిసారి ఇక్కడికి వస్తున్నవారు కూడా ప్రోత్సాహం పొందుతారు. వారు తమను ఎలా గౌరవంగా మరియు ఆతిథ్యంతో చూస్తున్నారో, ఇక్కడి ప్రజలు తమతో ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తారు.

కాబట్టి ఇది చాలా ముఖ్యమైన విషయం మరియు దీనికి మనమందరం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞులమై ఉండాలి. నేను చెప్పినట్లుగా ఇప్పుడు కొన్ని అభిప్రాయాలను ప్రస్తావింతును.

రోడ్రిగ్ ఐల్యాండ్ పోలీస్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ మనోజ్‌జోజ్ మల్బిన్ గారిట్లన్నారు."నేను పోలీస్ కమిషనర్ మరియు డివిజనల్ కమాండర్‌గా అనేక అధికారిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నాను, కానీ సభలు జరిగిన రోజుల్లో నేను చూసినది నిజంగా ఆదర్శప్రాయమైనది. ఇది వ్యవస్థ, క్రమశిక్షణపు అమూల్యమైన పాఠం. పదివేల మంది స్వచ్ఛంద సేవకుల ఉనికి ఒక వింత అద్భుతం. అందరూ అసమానమైన అంకితభావంతో కలిసి పనిచేశారు. నేనొక స్వచ్ఛంద సేవకుడిని చూశాను, అతని చేతికి కట్టు కట్టి ఉండెను. అతని చేతికి గాయమైంది, కానీ అతను చిరునవ్వుతో ఇతరులకు సేవ చేస్తున్నాడు. నేను వైద్యులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, పిహెచ్‌డి హోల్డర్‌లను కలిశానని వీరు చెబుతున్నారు, వారందరూ వినయం, దృఢ సంకల్పంతో సేవా భావంతో పనులు చేస్తున్నారు. వార్షిక సభలకు మమ్మల్ని తీసుకెళ్లిన డ్రైవర్‌ను, అతని వృత్తిని నేను అతనిని అడిగినప్పుడు, అతను బయోకెమిస్ట్రీలో పిహెచ్‌డి చేసానని చెప్పాడు. ఇది నాపై లోతైన ప్రభావాన్ని చూపింది. నా జీవితంలో సమాజం పట్ల ఇంత భక్తి, వినయాన్ని నేనెప్పుడూ చూడలేదు. వారు కార్యక్రమం గొప్పగా ఉందని, భద్రతా ఏర్పాట్లు గొప్పగా ఉన్నాయని చెప్పారు. సారాంశమేమనగా ప్రతిదీ నాపై లోతైన, శాశ్వత ముద్ర వేసింది, నేను నా దేశానికి తిరిగి వెళ్తున్నాను, కానీ నా తోటి పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో పంచుకోవడానికి నా వద్ద చాలా జ్ఞాపకాలున్నాయి, వాటిని నేనిక్కడి నుండి నాతో తీసుకెళ్తున్నాను."

బెల్జియం నుండి వచ్చిన అతిథి, మానవ హక్కుల సంస్థ ఎచ్.ఆర్.డబ్ల్యూ ప్రతినిధి జతూర్ సాహిబ్ ఈ సభలలో పాల్గొన్నారు. ఈ అసాధారణ సమావేశంలో భాగం కావడం నాకు నిజంగా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మీ ఆప్యాయత, అద్భుతమైన ఆతిథ్యం కారణంగా ఇది ఒక చిరస్మరణీయ అనుభవం మాత్రమే కాదు, చాలా రోజులు వేలాది మంది హాజరైన ఇంత పెద్ద ఎత్తున సభలను నిర్వహించడం ఖచ్చితంగా ఒక అసాధారణ విజయం. స్వచ్ఛంద సేవకులతో మాట్లాడుతున్నప్పుడు, ప్రతి విభాగం నెలల ముందుగానే ఎలా సిద్ధం అవుతుందో నాకు తెలిసింది. బాధ్యతలు కేటాయించబడతాయి, వ్యక్తులకు చాలా స్పష్టమైన రీతిలో శిక్షణ ఇవ్వబడుతుంది. నిర్వహణ నైపుణ్యాలు మాత్రమే కాకుండా దాని వెనుక ఉన్న నైతిక పునాది కూడా నన్ను ఆకట్టుకుంది. శిక్షకులు నియమాలను వివరించడమే కాకుండా మానవత్వానికి సేవ, వినయం, ప్రతి అతిథి పట్ల గౌరవం

వంటి విలువలను కూడా పెంపొందించారు. ఈ విలువలు ప్రతి పనిలోనూ స్పష్టంగా కనిపించాయి. కార్ పార్కింగ్‌లో మార్గనిర్దేశం చేసినా, టాయిలెట్లు శుభ్రం చేసినా, ఆహారం అందించినా, రిజిస్ట్రేషన్ చేసినా లేదా సెక్యూరిటీ వద్ద బ్యాగులను తనిఖీ చేసినా, ప్రతి ఒక్కరూ గౌరవంగా, ఆప్యాయతతో తమ విధులను నిర్వర్తించారు. జమాఅతేతర అతిథిగా, నేను చాలా బాగా వ్యవస్థీకృత వ్యవస్థను చూశాను, ఎటువంటి పెద్ద వివాదాన్ని చూడలేదు లేదా వినలేదు. ఇది మీ జమాఅత్ శాంతి మరియు అహింసా ఆచరణాత్మక శిక్షణను లోతుగా స్వీకరించిందని చూపిస్తుంది. ఆపై నేను చూసిన అత్యుత్తమ అంశం విద్య మరియు మేధో వికాసం పట్ల మీ జమాఅత్ గంభీరత అని ఆయన చెప్పారు. సమావేశంలో, అత్యుత్తమ విద్యార్థులను ప్రకటించారు, ఈ చర్యలు వ్యక్తిగత ప్రగతి, జ్ఞానం పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. ఆపై సభలలో, నేను పదేపదే అనురాగపు నిజమైన వ్యక్తీకరణలను చూశానని ఆయన చెప్పారు. వారి పిల్లల పట్ల తల్లిదండ్రుల కరుణ, సమూహ నాయకులకు వారి బృందం పట్ల అవగాహన, స్వచ్ఛంద సేవకుల ఆకస్మిక సహాయం, అతిథులను, అపరిచితులను కూడా, వారు మీకు ఎలా సేవ చేయగలరని అడగడం, సాధారణంగా, ప్రజలు వారి బాధ్యతలను మించి సేవ చేయడం కనిపించింది, ఆపై మీ జమాఅత్ ఆధ్యాత్మిక పునరుద్ధరణ, మేధో విస్తరణతో ముడిపడి ఉందని చూడటం ఆనందకరమైన ఆశ్చర్యం అని ఆయన చెప్పారు. మీ నమ్మకం ప్రకారం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నేటికీ మానవులతో మాట్లాడుతుండటం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలను విడిచిపెట్టలేదని, బదులుగా పుణ్యమైన నాయకత్వం, ప్రేరణ ద్వారా తన పనిని కొనసాగిస్తున్నాడని తెలుసుకొని నేను సంతోషిస్తున్నాను.

బ్రెజిల్‌కు చెందిన ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు యోరాముర మాట్లాడుతూ, ఈ సమావేశంలో ఇస్లాం వివేకపరమైన బోధనల గురించి తెలుసుకుని నేను చాలా ఆనందం కలిగిందని చెప్పారు. ప్రార్థనలను చూడటం చాలా స్ఫూర్తిదాయకంగా ఉండెను. పఠించబడిన పద్యాలు నా హృదయాన్ని తాకాయి. ఇది నాకు మరపురాని అనుభవం, ఆతిథ్యం గురించి ఆ కాలపు ఖలీఫా ప్రసంగం కూడా నన్ను ఆకట్టుకుంది, ఇది తాత్కాలిక ఏర్పాటు అని, నలభై ఆరు వేల మంది ఇక్కడ గుమిగూడారని నేను ఆశ్చర్యపోయాను. చిన్న పిల్లలు స్వయంగా మంచినీళ్లు అందిస్తూ ప్రజలకు సేవ చేయాలనే కోరికను వ్యక్తం చేస్తున్నట్లు నేను నా కళ్ళతో చూశాను. ఈ ప్రజా సేవా, త్యాగపు స్ఫూర్తి శిక్షణ పొందిన హృదయాలలో మాత్రమే ఉంటుంది. అహ్మదీలు నిజంగా ప్రేమగలవారు, మర్యాదపూర్వకమైనవారు, నిజాయితీపరులు అని ఆచరణల ద్వారా కూడా ఇది రుజువగుతుంది. ఇది ప్రజలు, దేశాలు, మతాల మధ్య దూరాలను సృష్టించే బదులు హృదయాలను ప్రేమ , ఆప్యాయతతో అనుసంధానించడానికి నేర్పే జమాఅత్. అహ్మదీయ జమాఅత్ తాను బోధించే వాటిని ఆచరిస్తుంది అనేది పూర్తిగా నిజం, ఇది ప్రపంచానికి ఒక ఆదర్శం. ఈ విషయాలను చూసిన తర్వాత, నా హృదయం కూడా బాగా బలపడిందని, మానవత్వం పట్ల నా ఆలోచనలు కూడా మెరుగుపడ్డాయని వారు అంటున్నారు. తర్వాత వారు మీ మతం నా మతం కంటే భిన్నంగా ఉండవచ్చు అని అన్నారు, అయితే ఇది ప్రజలను వేరు చేయని మతం, వారిని ఏకం చేస్తుంది. మీరు ఎల్లప్పుడూ ఈ వెలుగును శిఖరంగా ఉండాలని నా ప్రార్థన. అహ్మదీయ జమాఅత్ బ్రెజిల్‌లతో పాటు ప్రపంచవ్యాప్తంగా సురక్షితంగా అభివృద్ధి చెందాలి. నేను ప్రజలను, ముఖ్యంగా బ్రెజిలియన్లను, ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక, మత, శాస్త్రీయ, మానవతా రంగాలలో అహ్మదీలు ఎలా తమ పాత్రను పోషిస్తున్నారో వచ్చి అహ్మదీయ జమాఅత్‌ను చూడమని కోరుతున్నాను.

చిలీకి సంబంధించిన రోస్టియో కార్టెస్ గారు కాథలిక్ విశ్వవిద్యాలయంలో వేదాంతశాస్త్రం, సర్వమత సంభాషణ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె వివిధ మతాంతర కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. ఈ సంవత్సరం ఆమె ఈ సభలలో పాల్గొన్నారు. ప్రతి అంశాన్ని ఇంత గొప్పగా, లోతుగా ఏర్పాటు చేసిన సమావేశం వంటి కార్యక్రమం అపూర్వమైన సంఘటన అని ఆమె చెప్పింది. మొదటి రోజు, వాష్‌రూమ్‌కు వెళ్లవలసిన అవసరం రాకుండా వీలైనంత తక్కువగా తినడానికి, త్రాగడానికి ప్రయత్నించానని ఈ మహిళ చెప్పారు. ప్రపంచ ఇతర ఉత్సవాలలో జరిగే విధంగా, ఇంత పెద్ద జనసమూహం దృష్ట్యా, వాష్‌రూమ్‌లు మురికిగా, ఉపయోగించలేని విధంగా ఉంటాయని ఆమె భావించారు. ఈ సభలలో కూడా అదు పరిస్థితి ఉండవచ్చునని, చాలా కష్టమవుతుందని ఆమె భావించారు. అయితే, అనివార్య పరిస్థితిలో అక్కడికి వెళ్లినప్పుడు మరుగుదొడ్లను చూసి తాను చాలా ఆశ్చర్యపోయానని చెప్పారు. తరువాత అక్కడున్న మన ప్రతినిధురాలితో మాట్లాడుతూ, మీ ప్రజల పరిశుభ్రత ప్రమాణాలు అసమానమైనవి, వాష్‌రూమ్‌లు ఎవరూ ఉపయోగించనట్లు కనిపిస్తున్నాయని చెప్పారు. కొంతమంది వాష్‌రూమ్‌లు మురికిగా ఉన్నాయని కూడా ఫిర్యాదు చేశారు, కానీ మన అహ్మదీలే ఫిర్యాదు చేస్తారు. అయినప్పటికీ మీరు పారిశుధ్య కార్మికులకు సహాయం చేయాలని, వాటిని ఉపయోగించిన తర్వాత పూర్తిగా శుభ్రం చేయాలని నేను అహ్మదీలతో చాలాసార్లు చెప్పాను. ప్రతి అహ్మదీ దీనిపై శ్రద్ధ వహిస్తే, ఈ ప్రమాణాలను మెరుగుపడవచ్చును. ఇదేవిధంగా, ఆమె జమాఅత్ యొక్క పరస్పర సోదరభావం, ఐక్యతను ప్రస్తావించారు, మేము, లాటిన్ అమెరికా నుండి వచ్చిన జమాఅతేతర అతిథులం. కాని మేము కూడా మీ సభ్యుల వలె మారిపోయాం. మీ సభల వాతావరణం ప్రభావంతో, మాలో అదే స్ఫూర్తి స్థిరపడింది. సభలకు ముందు, మేము ఒకరినొకరు తెలుసుకోలేదు, ఇప్పుడు, సమావేశం కారణంగా, మేము ఒక కుటుంబంలా భావిస్తున్నాం.

బెనిన్ నుండి వచ్చిన ఒక అతిథి మహిళ చాబే అజామ్ తారౌ గారు సామాజిక వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. ఆమె ప్రస్తుతం జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడికి రాజకీయ సాంకేతిక సలహాదారుగా పనిచేస్తున్నారు. ఇది నా మొదటి అనుభవం అని ఆమె చెబుతున్నారు. నేను వార్షిక సభలలో పాల్గొంటున్నాను. అహ్మదీయ ముస్లిం సమాజం చాలా చక్కగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక సభలలో పాల్గొనడం వలన నేను చాలా కృతజ్ఞురాలిని. నన్ను హృదయపూర్వకంగా స్వాగతించారు. గొప్ప క్రమశిక్షణ, ఒక పద్ధతి ఉంది. అన్ని విభాగాలు తమ తమ పాత్రలను పోషించాయి, ఆ కాలపు ఖలీఫా సందేశాలు ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్తమ స్థాయికి చేర్చాయి నేను ఇక్కడ చాలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ జరిగే వార్షిక సభ కూడా ఐక్యతకు నిదర్శనం. ఇక్కడ వివిధ భాషలు, సంస్కృతులకు చెందిన సోదరులు, సోదరీమణులు కలిసి వస్తారు. అల్లాహ్, పవిత్ర ఖురాన్ ఒకే సందేశంతో ఐక్యంగా ఉంటారు. తరువాత ఆమె నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడికి, బెనిన్ ప్రజలకు నన్ను ఇంత హృదయపూర్వకంగా స్వాగతించినందుకు, ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు.

మరొక అతిథి, గాస్టన్ అకంఫో, అర్జెంటీనాకు చెందినవారు ప్రస్తుతం పోర్చుగల్‌లో నివసిస్తున్నారు. అతను అయిన థింక్ ట్యాంక్ ఐ.పి.డి.ఏ.ఎల్ అనేది ప్రసిద్ధ థింక్ ట్యాంక్. వీరు దానికి సెక్రటరీ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఆయన క్యాథలిక్ అయినప్పటికీ ఇస్లాం పట్ల కూడా ఆసక్తి కలిగి ఉన్నారు. ఈ సమావేశంలో మీ గ్రూపులోని అనేక లక్షణాలను చూసే అవకాశం నాకు లభించిందని, వాటిలో నాకు బాగా నచ్చినది మీ యువత తమ మతానికి కట్టుబడి ఉండటం, తమ బోధనలను దృఢ సంకల్పంతో అనుసరించడం అని ఆయన అన్నారు. మా సమాజంలో అధికంగా ఆచార క్రైస్తవులు ఉన్నారు, వారి బోధనలను వారు పాటించరని ఆయన అన్నారు. అదేవిధంగా, మా క్యాథలిక్ కార్యక్రమాలలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటారని, మీ సభలలో, పాల్గొనేవారు మాత్రమే కాకుండా ముఖ్యమైన సేవలను కూడా యువతకు అప్పగించారని ఆయన అన్నారు. ఒక వైపు, దీనిని చూసి నేను చాలా సంతోషంగా ఉన్నానని, అదే సమయంలో, ఒక క్యాథలిక్‌గా, మీకు ఉన్న క్రమశిక్షణా ప్రమాణాలు మాలో లేవని నేను సిగ్గుపడుతున్నానని ఆయన చెప్పారు. ఈ వ్యక్తులు మీ ఖలీఫా పట్ల చూపించే గౌరవం, వారు ఆయనను గౌరవించే విధానం, ఆయనతో తమ సంబంధాన్ని వ్యక్తపరిచే విధానం కూడా ఆదర్శప్రాయంగా ఉన్నది.

ఇటలీ నుండి వచ్చిన అతిథి యూరోపియన్ పార్లమెంట్ ఇటాలియన్ ప్రెసిడెన్సీ డైరెక్టర్ జార్జియా యాకోల్ గారున్నారు. ఆమె ఇలా అభిప్రాయపడిరి, "ఇది కేవలం మతపరమైన సభ అని నేను అనుకున్నాను, కానీ నేను తప్పు చేశాను. వార్షిక సభ అనేది నిజంగా భావోద్వేగ అనుభవం, ఇది ఆత్మపై లోతైన ముద్ర వేస్తుంది. విశ్వాసం, సోదరభావం, ఆధ్యాత్మికత ఒకటిగా అనుసంధానించబడిన ప్రపంచంలోకి ప్రవేశించినట్లు అనిపిస్తుంది. ప్రపంచంలోని వివిధ మూలల నుండి వేలాది మంది ప్రజలు ఒకే ప్రయోజనం కోసం అనగా, దేవునితో, మానవత్వంతో మన సంబంధాన్ని బలోపేతం చేయడానికి కలిసి రావడాన్ని చూడటం నాకు చాలా హృదయపూర్వక అనుభవం. ఇదొక అద్భుతమైన సంస్థ, ప్రతిదీ స్వచ్ఛంద సేవకులు చేస్తున్నారనే వాస్తవం నన్ను బాగా ఆకట్టుకుంది, వీరిలో పిల్లలు, యువకులు, మహిళలు ఉన్నారు, వీరందరూ చాలా దయ, మర్యాద గలవారు. ఇదంతా అహ్మదీయ జమాఅత్ అసలు సందేశమైన శాంతి, సేవ, నిస్వార్థ ప్రేమ అను ప్రధాన సందేశానికి ఆచరణాత్మక ఉదాహరణ. ఇంకా ఆమె ఇలా తెలిపిరి. "నా హృదయంలో సదా చెక్కబడి ఉండే ఒక విషయం ఏమిటంటే, నేను పాల్గొనే అవకాశం లభించిన ప్రార్థన క్షణం. ఈ నిశ్శబ్దం లోతైన అర్థం, అనుసంధానంతో నిండి ఉంది." నా దృష్టిలో వార్షిక సభ కేవలం ఒక కార్యక్రమం కాదు, స్వీయ-జవాబుదారీతనం, ఇతరులతో ఎలా ప్రవర్తించాలో ఆలోచించడానికి ఒక ఆహ్వానం అని ఆమె చెప్పారు. ఇది బయటి వ్యక్తులపై కూడా ఇలా ప్రభావాన్ని చూపుతుంది.

కేప్ వెర్డే ద్వీపం రాజధాని ప్రాయా వైస్ మేయర్ ఫెర్నాండో పింటో సభకు వచ్చారు. సభ గురించి తన భావాలను మాటల్లో వ్యక్తపరచలేనని ఆయన చెప్పారు. నా వయసు అరవై ఐదు సంవత్సరాలు, నేను ప్రపంచంలోని పెద్ద సభలకు హాజరయ్యాను, కానీ నేను సభ లాంటి పెద్ద, వ్యవస్థీకృత సమావేశానికి ఎప్పుడూ

హాజరు కాలేదు, ఇక్కడ నలభై ఆరు వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు, ప్రతి వ్యక్తి ప్రేమ, ఆప్యాయతతో ఒకరినొకరు కలుసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ ఒక కుటుంబంలో భాగమైనట్లు అనిపించింది. ఈ సమయాన, ప్రపంచంలో శాంతి కోసం దేవుడు అవసరమని వారు అంటున్నారు. అహ్మదీయ జమాఅత్ సందేశం మన దేశంలో వ్యాపించి మన నాయకులకు అందాలని నేను కోరుకుంటున్నాను. మా దేశంలో కూడా, అహ్మదీయ జమాత్ మిషన్లు ప్రారంభం కావాలి, వారిలా అన్నారు, “నేను జమాత్ ఇమామ్ ప్రసంగాలన్నింటినీ విన్నాను. అవి నా హృదయాన్ని తాకాయి. ఈ సందేశాన్ని ప్రపంచంలోని అందరు నాయకులు వినాలి, తద్వారా వారు కూడా తమ బాధ్యతలను గ్రహించగలరు.”

బెలిజ్ నుండి కొత్తగా వచ్చిన ఈథాన్ మారియానోస్ గారిట్లు చెప్పారు. ఈ సభకు హాజరై వర్తమాన ఖలీఫాను కలిసిన తర్వాత తన విశ్వాసం చాలా పెరిగింది. ఆ తర్వాత ఆయన తన చివరి శ్వాస వరకు వర్తమాన ఖలీఫాకు విధేయుడిగా ఉంటానని, ఖిలాఫాను ప్రేమిస్తానని చెప్పారు. పాశ్చాత్య సమాజం మనకు ఎవరైనా మీ కోసం ఏదైనా చేస్తుంటే, చేయనివ్వండి అని నేర్పుతుందని ఆయన చెప్పారు. కానీ ఇక్కడ, ప్రతి ఒక్కరూ వీలైనంత ఎక్కువ సేవ చేయడానికి ప్రయత్నిస్తున్నారు, తద్వారా వారు మరిన్ని అనుగ్రహాలు పొందవచ్చు. ప్రతి ఒక్కరూ తమ పరిమితులకు మించి సహాయం చేస్తున్నారు. వయస్సు లేదా జాతి గురించి ఎటువంటి ఆందోళన లేదని చూసి చాలా సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ప్రేమిస్తారు, సేవ చేయాలను కుంటున్నారు. ప్రజలతో సంభాషణ సమయంలో, ఇక్కడి ప్రజలు తమ వృత్తుల కంటే ప్రజలకు సేవ చేయడానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారని స్పష్టమైంది. వారు తమ ఉద్యోగాలను వదిలి ఈ అనుగ్రహాలను పొందడం చాలా ముఖ్యమైనదని భావిస్తారు. సభ తర్వాత నా జీవితంలో వచ్చిన మార్పు అద్భుతమైనదని ఆయన చెప్పారు. ఖిలాఫా విలువ తెలియకపోవడం నుండి నా హృదయంలో వర్తమాన ఖలీఫా పట్ల బలమైన ప్రేమ కలగడం వరకు ప్రయాణం నిజంగా అద్భుతమైనది. ఇంతకు ముందు ఖలీఫా పట్ల ఇంత గౌరవంనాలో లేకుండెను. కానీ ఇప్పుడు నాకు ఖలీఫా చాలా ఇష్టం. ఇంకా వారిట్లనిరి. బెలిజ్‌లో కొంతమంది గుమిగూడితే, గొడవ జరుగుతుంది. మా నగర జనాభా యాభై వేలు, ఇక్కడ కూడా, అంతమందికి దగ్గరగా ఉన్నారని, కానీ పూర్తి శాంతి నెలకొని ఉంది. ఏర్పాట్లు చాలా బాగా ప్రణాళికతో చేయబడ్డాయి. పిల్లలకు నీరు అందించడం నుండి, యువత పార్కింగ్ స్థలంలో కార్లను వరుసలో ఉంచడం, ఆహారం పంపిణీ చేయడం, శుభ్రపరచడం వరకు ప్రతి ఏర్పాటును జాగ్రత్తగా చేశారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ పూర్తి అంకితభావం, ప్రేమతో పనిచేస్తున్నారు. ఇవన్నీ చూశాను, అవి నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఉన్నత వృత్తుల నుండి వచ్చిన వ్యక్తులు కూడా అల్లాహ్ ప్రసన్నతను కోరుకునే కారణంగా, సేవ చేయాలనుకుంటున్నందున, అల్లాహ్ ప్రసన్నతను కోరుకునేలా ఎటువంటి అహంకారం లేకుండా సేవ చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఆపై యువతతో మాట్లాడిన తర్వాత, ప్రతి ఒక్కరూ విద్యపై చాలా శ్రద్ధ చూపుతున్నారని కూడా వారు అంటున్నారు.

చెక్ రిపబ్లిక్ నుండి సీనియర్ ప్రొఫెసర్ పీటర్ పెలికాన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇస్లామిక్ స్టడీస్ చెక్ రిపబ్లిక్‌లో ఇస్లామిక్ స్టడీస్, న్యాయశాస్త్రంలో నిపుణుడు. ఆయన ప్రభుత్వ స్థాయిలో వివిధ పదవులను నిర్వహిస్తున్నారు. ఆయన మ్యాగజైన్‌లు మరియు వార్తాపత్రికలలో వివిధ వ్యాసాలు రాస్తారు, ప్రధానంగా సున్నీ ముస్లిం. ఇది నా రెండవ సభ అని ఆయన చెప్పారు. గతంలో, నేను జర్మనీలో జరిగిన సభకు హాజరయ్యాను, ఇక్కడ కూడా నేను ఇంతకు ముందు చూసిన అదే ఉన్నత ప్రమాణాన్ని చూశాను, కానీ ఇక్కడ ఒక అదనపు విషయం ఉంది, అది ఇ కాలపు ఖలీఫా ఉనికి, ఇది నాపై గొప్ప ప్రభావాన్ని చూపింది. నేను ప్రపంచంలో చాలా సమావేశాలు మరియు ప్రదర్శనలను చూశానని, కానీ ఇంతకు ముందు చూసిన ఐక్యత, ప్రేమ, శాంతియుత వాతావరణాన్ని నేను చూడటం ఇదే మొదటిసారి అని ఆయన చెప్పారు. ఇక్కడ, ప్రతి వ్యక్తి ముఖాల్లో చిరునవ్వు, సేవా స్ఫూర్తి స్పష్టంగా కనిపించింది, ఇది అహ్మదీయ సమాజపు ఉన్నత శిక్షణకు నిదర్శనం. ఇ కాలపు ఖలీఫా చేసిన మొదటి ప్రసంగం కూడా నాకు ఊహించని, అద్భుతమైన అనుభవం అని ఆయన చెప్పారు. వారు చాలా వాస్తవికంగా మాట్లాడుతూ, అతిథులను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో చెప్పారు. అతిథుల హృదయాలు గాజు లాంటివి, వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రజలు దీనిపై శ్రద్ధ చూపారు. నిజంగా వారిని జాగ్రత్తగా చూసుకున్నారు. భద్రతా ఏర్పాట్లు కూడా బాగున్నాయని, అంతా చాలా వ్యవస్థీకృతంగా జరిగిందని, ఈ పనులన్నీ ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా జరగడం ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు. ఇతరులు కూడా ఇక్కడికి రావాలని నేను భావిస్తున్నాను, తద్వారా వారు తమ కళ్ళతో ఈ సోదర వాతావరణాన్ని చూడగలుగుతారు. ఇక్కడి వాతావరణంలో ప్రేమ, సోదరభావం, శాంతి ఎలా ఏర్పడ్డాయో చూసి అనుభూతి చెందుతారని ఆయన అన్నారు. ఇది ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కసారైనా అనుభవించాల్సిన అనుభవం. ఈ అనుభవం అహ్మదీయ సమాజం భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని నన్ను ఒప్పిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశం నా హృదయంలో ఇస్లాం గురించి మరింత గట్టి ప్రభావాన్ని సృష్టించింది. నేను స్వయంగా సున్నీ ముస్లిం అయినప్పటికీ, అహ్మదీ సోదరులను ముస్లింలే కారని నేను ఎప్పుడూ భావించలేదు. ఇక్కడ నాకు అహ్మదీ పండితులు, వివిధ భాషలలోని సోదరులతో ముఖాముఖి మాట్లాడే అవకాశం లభించింది, వారు జమాఅత్ నమ్మకాలు మరియు సిద్ధాంతాల గురించి చాలా నిజాయితీగా నాకు తెలియజేశారు. ఇది నాకు ముస్లింగా మాత్రమే కాకుండా చెక్ రిపబ్లిక్‌లో ప్రొఫెసర్‌గా కూడా చాలా ముఖ్యం. కొంతమంది వృద్ధులు, కొంతమంది యువకులతో స్వచ్ఛంద సేవకులతో మాట్లాడే అవకాశం కూడా నాకు లభించిందని వారు చెబుతున్నారు, వారు ఈ సేవను ఎందుకు చేస్తున్నారని నేను వారందరినీ అడిగాను. ప్రతి ఒక్కరి సమాధానం దాదాపు ఒకేలా ఉంది, మేము ఈ సేవను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం అతిథుల కొరకు, మన స్వంత ఆధ్యాత్మిక అభివృద్ధి, సంస్కరణ కోసం మాత్రమే చేస్తున్నాము. సేవకులలో ఒకరు గత పదిహేను సంవత్సరాలుగా ఈ విభాగంలో సేవ చేస్తున్నానని, అతను చిన్నప్పటి నుండి, ప్రతి సంవత్సరం జల్సా రోజులను వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయడానికి అంకితం చేస్తున్నానని చెప్పారు. అతను ఈ సేవలన్నింటినీ ఎటువంటి ప్రాపంచిక ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్నాడు. ప్రతి సేవకుడు తన సేవను నిజాయితీ, త్యాగ స్ఫూర్తి, ప్రేమతో నిర్వహించడానికి ఖిలాఫత్ వారి హృదయాలలో నింపిన ఉన్నత ఆధ్యాత్మిక శిక్షణయే ఇందుకు కారణం. ప్రతి సమయంలో, ప్రతి పరిస్థితిలో నిస్వార్థంగా తమ శక్తిని అందించడానికి సిద్ధంగా ఉన్న ఈ నిజాయితీపరులైన స్వచ్ఛంద సేవకుల పట్ల నా హృదయంలో నాకు అపారమైన గౌరవం, భక్తి ఏర్పడ్డాయి. ఒక ప్రొఫెసర్‌గా, అహ్మదీయ సమాజం విద్య, బోధనకు ఎంత ప్రాముఖ్యతనిస్తుందో చూడటం నాకు ఆహ్లాదకరంగా, ఆశ్చర్యకరంగా ఉందని కూడా వారు చెప్పారు. నేను పుస్తక దుకాణాలలో చాలా గంటలు గడిపాను. నేను వివిధ పుస్తకాలను జాగ్రత్తగా అధ్యయనం చేసాను. వాటి నాణ్యమైన అంశాలు, సాహిత్య శైలి చాలా అద్భుతమైనవి, ప్రశంసనీయమైనవి అని నేను కనుగొన్నాను. ఇది అద్భుతమైన, స్ఫూర్తిదాయక సాహిత్య సేవ పట్ల వారికి ఆలోచనలు ఉన్నాయి.

ఫ్రెంచ్ గయానాకు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన అమీనా మాలాసంగా ఇట్లు తెలిపిరి. సమావేశంలో అత్యంత హృదయ స్పర్శి అయిన విషయం ప్రజల మర్యాదలు మరియు ఆతిథ్యం అని అన్నారు. మీరు అలసిపోయి కూర్చునేందుకు స్థలం అవసరమైతే, అప్పటికే కూర్చున్న వారు వెంటనే లేచి మీకు స్థానం ఇచ్చేవారు. ఇక్కడ ఒక వింతైన శాంతి, స్వేచ్ఛ ఉంది. వర్ణించలేని ఆధ్యాత్మిక వాతావరణం, అత్యంత ప్రభావవంతమైన క్షణం నేను ఆ కాలపు ఖలీఫాను చూసినప్పుడు, కలిసినప్పుడు. నా కండ్ల నుండి అసంకల్పితంగా కన్నీళ్లు కారాయి. మొదటి నుండి ఖలీఫాతో ఉన్న సంబంధం, విధేయత అన్నీ సర్వశక్తిమంతుడైన దేవుడే సృష్టించాడు, ఏ మానవుడు వాటిని సృష్టించలేడు.

బల్గేరియాకు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన ఒకరు ఎవెలినా గారు కూడా ఇలా అన్నారు. నా ఇంట్లో నేనే అహ్మదీని అని ఆమె చెప్పారు. నేను అహ్మదీయత్‌ను చాలా లోతుగా అధ్యయనం చేసాను, మూడు సంవత్సరాల పరిశోధన తర్వాత దానిని అంగీకరించాను. ఇది యె.కె.లో నా మొదటి సభ. ఇది చాలా ఆధ్యాత్మిక సభ. ఖలీఫతుల్ మసీహ్ హాజరై ప్రసంగించే యు.కె. సభ చూసే అవకాశం కోసం నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్నప్పటికీ, ఈ అనుగ్రహ దినాలలో, నేను అసమానమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అనుభవించానని, దానిలో భాగం కావడం నా అదృష్టమని ఆమె చెప్పింది. దేవుని భక్తుల మధ్య ఉండటం వల్ల సర్వశక్తిమంతుడైన దేవునితో నా స్వంత సంబంధం కూడా బలపడింది. సోదర స్ఫూర్తి, ప్రతి అంశంలో కనిపించే ఉన్నత నైతిక, ఆధ్యాత్మిక ప్రమాణాలు నా హృదయంలో లోతైన ముద్ర వేశాయి. ఈ గొప్ప సమావేశాన్ని నిర్వహించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన స్వచ్ఛంద సేవకులు, నిర్వాహకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయా లనుకుంటున్నాను. నా అనుభవం అద్భుతంగా ఉంది, అతిథుల సౌలభ్యం, సౌకర్యాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకున్నారో చూసి నేను చాలా ప్రభావితమైనాను. ఈ అనుగ్రహ సమావేశం ముగింపులో, నేను మునుపటి కంటే బలమైన విశ్వాసంతో, మరింత సరైన జ్ఞానంతో, నేను ఇప్పుడు నిజమైన ఇస్లాంకు చెందినవాడిననే నిశ్చయతతో ఇంటికి తిరిగి వచ్చానని ఆమె చెప్పింది. మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వాగ్దానం చేసినట్లుగా వాగ్దానం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రాక గురించి ఖలీఫతుల్ మసీహ్ ప్రసంగం చేసినప్పుడు నాకు అత్యంత ప్రభావవంతమైన క్షణం. నేను ఈ విషయం గురించి ఇంతకుముందు

ఆలోచించి నప్పటికీ, ఖలీఫతుల్ మసీహ్ మాటలు నాకు కొత్త అంతర్దృష్టిని ఇచ్చాయి. నాకు ఇంతకు ముందు జరగని కొత్త కోణాలను చూపించాయి. ఖాతమున్నబియ్యీన్ తర్వాత ఎవరైనా వచ్చే అవకాశం గురించి కొంతమంది ప్రత్యర్థులు చేసే ఆరోపణలు, సందేహాలకు ఈ ప్రసంగం సమగ్రమైన, సహేతుకమైన సమాధానం అని ఆమె చెప్పారు. ఈ ప్రసంగం నా అవగాహనను మరింతగా పెంచింది, నా అవగాహనను విస్తృతం చేసింది, నా అవగాహనను విస్తృతం చేయడంలో, ఇది నా అంతర్దృష్టిని మరింతగా పెంచుకోవడానికి, నా దృక్పథాన్ని మరింత సమగ్రంగా మార్చడానికి ఒక సాధనంగా మారింది. నా హృదయంపై లోతైన ముద్ర వేసిన మరొక ప్రసంగం పవిత్ర ఖుర్ఆన్ దేవుని నుండి వచ్చిందనడానికి రుజువు అని ఆమె చెప్పింది. నేటి అభ్యంతరాలు ఎంత తార్కికంగా, స్పష్టంగా తిరస్కరించబడ్డాయో వినడం నాకు మనశ్శాంతిని ఇవ్వడమే కాకుండా, ఒక సమావేశంలో పవిత్ర ఖురాన్ సత్యంపై దాడి జరిగినప్పుడల్లా నేను కూడా ఈ ఆరోపణలను సమర్థించుకోగలననే కొత్త విశ్వాసాన్ని కూడా ఇచ్చింది. ఈ ప్రజలలో పుట్టిన కొత్త స్ఫూర్తి ఇదే.

బ్రెజిల్ నుండి వచ్చిన ఒక అతిథి ఇగోర్ లూకాస్, జర్నలిస్ట్, ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు, కార్యదర్శి. వారిలా అభిప్రాయపడ్డారు. సభ సమయపాలన ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఇది గొప్ప ధర్మం. అహ్మదీయ సమాజ సభ్యుల ఆతిథ్యం, నిజాయితీ చాలా ఆకట్టుకున్నాయి. ఆహారం నుండి బాత్రూమ్‌లను ఉపయోగించడం వరకు, రవాణా నుండి సభ ప్రవేశ ద్వారం నిష్క్రమణ వరకు, అతిథులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ వాతావరణం ఒక వ్యక్తికి సంఘీభావం, త్యాగం గురించి ఒక పాఠం నేర్పుతుంది. ఆపై ఆహార వృధాను నివారించడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతాయని, కానీ ఆహారాన్ని అందరికీ చాలా ఉదారంగా పంపిణీ చేస్తారని ఈ విషయం ద్వారా వారు ఆకట్టుకున్నారని ఆయన చెప్పారు.

ఇండోనేషియా నుండి వచ్చిన అతిథి గోమర్ గుల్తూమ్ గారు ఒక పాద్రి. ఆయన ఇండోనేషియా కమ్యూనియన్ ఆఫ్ చర్చిలకు ఛైర్మన్‌గా ఉన్నారు. నాకు అహ్మదీయత్ తెలుసునని, కానీ ఈ సమావేశం ద్వారా అహ్మదీయత్ అనేది ఖాదియన్‌లోని ఒక చిన్న గ్రామంలో ప్రారంభమైన ఆధ్యాత్మిక ఉద్యమం అని, ఇప్పుడు ప్రపంచ ఆధ్యాత్మిక ఉద్యమంగా మారిందని నేను బాగా అర్థం చేసుకున్నాను. వివిధ దేశాల నుండి వచ్చిన అహ్మదీ సభ్యులు అల్లాహ్‌తో సంబంధం ఏర్పరచుకొను అభిరుచితో ఎలా వచ్చారో నేను చూశాను. సర్వశక్తిమంతు డైన అల్లాహ్‌తో మనిషి సంబంధాన్ని మరింతగా పెంచుకోవడంపై ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత ఆకట్టుకునే విషయమని వారు అన్నారు. దీనిని నేడు చాలా మంది విస్మరిస్తున్నారు, కానీ ఇక్కడ ఈ ప్రాథమిక విషయాలు ముఖ్యమైనవి అవుతాయి. వారి అభిప్రాయాలు ఇలాగే ఉన్నాయి.

ఐస్లాండ్ నుండి వచ్చిన అతిథి నండ్ కేసోరో గారు, యూనివర్సల్ పీస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఇట్లాన్నారు, మత్తయి అధ్యాయం ఏడు సూక్తి 16 లో ఇట్లు వ్రాయబడెను. "వారి ఫలాల ద్వారా మీరు వారిని తెలుసుకుంటారు." 2025 వార్షిక సభలలో ఈ మాటలు నాకు శక్తివంతమైన, సజీవ వాస్తవికతగా కనిపించాయి. హాజరైన వారి ప్రకాశవంతమైన, ఆనందకరమైన ముఖాలను చూడటం నా హృదయాన్ని తాకింది. దేవుడు తన ప్రీతి అన్వేషణలో గుమికూడిన త ఈ సేవకుల ఐక్యతను చూసి సంతోషిస్తున్నాడనడానికి ఇదొక స్పష్టమైన సంకేతం. ఆఫ్రికాలో మానవతా సేవ చేస్తున్న ఒక హ్యూమేనిటి ఫస్ట్ కార్యకర్త మాట్లాడుతూ ఇట్లనెను. ఈ సేవ ఇతరులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా వారిని దేవునికి దగ్గర చేస్తుంది. విశ్వాసాన్ని ఆచరణలో పెట్టడానికి ఇది శక్తివంతమైన జ్ఞాపిక. ఈ విధమైన అభిప్రాయాలునింకా చాలానే ఉన్నాయి.

కజకిస్తాన్ నుండి వచ్చిన ఒక జమాఅతేతర మహిళ సలేహ్ సాహిబా గారిట్లనిరి. నేను కజకిస్తాన్ నుండి వచ్చానని, నేను సభకు హాజరు కావడం ఇది మొదటిసారి అని చెప్పారు. నాకు అనేక ప్రాపంచిక కార్యక్రమాలు, సమావేశాలకు హాజరయ్యే అవకాశం లభించింది, కానీ ఇక్కడ పాల్గొనేవారి సంఖ్య నన్ను చాలా ఆకట్టుకుంది. ఆపై, మంచితనం కోసం వివిధ దేశాల నుండి వచ్చిన చాలా మంది ప్రజలు కూడా. వారి ఏకైక ఉద్దేశ్యం మంచితనం గురించిన మాటలు వినడం, ప్రపంచంలోని ప్రజలు శాంతి, సామరస్యంతో ఎలా జీవించవచ్చో, ప్రపంచం నుండి ద్వేష భావాలను తొలగించి, ప్రపంచంలో ప్రేమ, ఆప్యాయతను ఎలా వ్యాప్తి చేయాలో మాత్రమే అని ఆమె చప్పారు. మహిళల హోదాను పెంచడం గురించి ఖలీఫతుల్ మసీహ్ చెప్పిన మాటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సభల నినాదం అందరి పట్ల ప్రేమ, ఎవరి పట్ల ద్వేషం లేదు, ప్రజల ఐక్యత, మనం ఒకటిగా ఉండాలనే వాస్తవం వైపు మమ్మల్ని నడిపిస్తోంది. నేను అలాంటి మాటలు ఎప్పుడూ వినలేదు, ఇవన్నీ నా ఆత్మలో పాతుకుపోయాయి. నా యజమానురాలు అహ్మదీ కాదు. కానీ ఇప్పుడు దీనిని చూసిన తర్వాత చాలా మార్పు కలిగింది. ఇంతకు ముందు వాతావరణం ఆమెకు వ్యతిరేకంగా ఉందని, ఇప్పుడు కనీసం నేను ఆమెను వ్యతిరేకించడం మానేసి ఆమెకు మద్దతు ఇస్తాని అన్నారు.

ముష్తాక్ జహీర్ నెజా గారు ఆస్ట్రియా నుండి వచ్చాడు. ఆయన ఆస్ట్రియాలో ఇస్లామిక్ అధ్యయనాల ప్రొఫెసర్. వార్షిక సభలో నేను ప్రతిచోటా విశ్వాసులను చూశానని చెప్పారు. అందరూ చాలా స్నేహపూర్వకంగా ఉండేవారు, ఇస్లాంకు సేవ చేయడం పట్ల వారికి ప్రత్యేక మక్కువ ఉండేది, ఈ కాలపు ఖలీఫా మాటలు నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఆ సమయంలో, ప్రధాన స్రవంతి ముస్లింలలోని పండితులు గడ్డం పెంచుకోవడం, ప్రత్యేక దుస్తులు ధరించడం మాత్రమే సరిపోతుందని భావిస్తున్నారు. వారు పేరుకు ముస్లింలు కానీ అహ్మదీయ జమాత్ మాత్రమే ఇస్లాంను హృదయపూర్వకంగా సేవిస్తున్న ఏకైక సమూహం అని, బహుశా రెండు వందల సంవత్సరాలలో ఇది ప్రపంచంలో విజయం సాధిస్తుందని వారు అన్నారు. నేను సున్నీ ముస్లింని కానీ అహ్మదీయ జమాఅత్ స్థాపకులు నిజంగా పవిత్రమైన వ్యక్తి అని నేను నమ్ముతున్నాను, ఈ సమయంలో ఆయన ఆ కాలపు ముజద్దిద్ అని నేను అనుకుంటున్నాను. ఆయన ఇంతవరకు అంగీకరించారు. కానీ ఇప్పుడు నేను దాని గురించి ఆలోచిస్తున్నాను, వాగ్దత్త మసీహ్, ప్రతిజ్ఞ చేయబడిన మహ్దీని నమ్మడానికి నేను కొంచెం సంకోచిస్తున్నాను. ఇంకా నేను పరిశోధన చేస్తున్నాను. మొత్తమ్మీద వారికి ఈ దిశలో ఒక ఆలోచనపరమైన ధోరణి కలిగింది. కనీసం సత్యస్వభావికులైనందున తాను ఆలోచిస్తున్నానని చెప్పారు, మొండిగా తాను ఆలోచించనని చెప్పలేదు.

బల్గేరియా నుండి క్రొత్తగా జమాఅత్‌లో చేరిన అలిస్తా రూడీ క్రైస్తవ మతం నుండి ఇస్లాంను స్వీకరించారు. ఆమె ఇట్లనిరి. ఈ సభలలో పాల్టొనే ముందు, నేను కొత్తదానిని, నా సంస్కృతి, భాష భిన్నంగా ఉన్నందున నేను ఈ వాతావరణంలో ఎప్పుడూ భాగమని నేను భావించకపోవచ్చునని నేను భయపడ్డానని, కానీ నేను ఇక్కడ చూసిన ఐక్యత, ప్రేమ ప్రపంచంలో మరెక్కడా చూడలేదు. నేను ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన ప్రజలను కలిశాను, కానీ వారందరూ ఒకే కుటుంబంలో భాగమైనట్లు భావించారు. ఒకరినొకరికి తెలియకపోయినా, మేము ఒకరినొకరు చిరునవ్వులతో కలిశాము. కొన్నిసార్లు ఒక వ్యక్తి విశ్వాసం, భక్తి గురించి సందేహాలు లేదా నిర్లక్ష్యం పేరుకుపోతాయి. వార్షిక సమావేశంలో పాల్గొనడం అంటే హృదయం, ఆత్మ స్వచ్ఛతను తిరిగి పొందడం, ఒక వ్యక్తి కొత్త ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రారంభించడం లాంటిది. ఈ అనుభవం ఆత్మను మరల ఉత్తేజపరుస్తుంది. హృదయాన్ని శాంతి, ప్రశాంతతతో నింపుతుంది.

జార్జియాకు చెందిన రోలాండ్ షమ్‌వార్టే మాట్లాడుతూ, సభల శాంతియుత వాతావరణం, ప్రసంగాలు, ఖలీఫా ప్రసంగాలు ఆధ్యాత్మికతను అభివృద్ధి చేయడంలో పెద్ద పాత్ర పోషిస్తాయని, ఇస్లామిక్ బోధనలకు సంబంధించి ఆతిథ్యం గురించిన శుక్రవారం ప్రసంగం నాకు నిజంగా నచ్చింది. అదేవిధంగా, ఈ కాలంలోని ఖలీఫా గురించి స్త్రీల ప్రసంగం కూడా నాపై చాలా ప్రభావం చూపింది. నేను జార్జియన్ ముస్లింని, విశ్వవిద్యాలయంలో లెక్చరర్ అని చెప్పింది. రెండు సంవత్సరాల క్రితం నేను జార్జియాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నాను. నా రంగం కూడా విద్యయే, మీ బృందం మహిళలను, పురుషులను చదువుకోవడానికి ఎలా ప్రోత్సహిస్తుందో నాకు చాలా నచ్చింది. ఎందుకంటే ఈ సంవత్సరం నేను ఇస్లామిక్ సూత్రాల తత్వాన్ని ఆంగ్లం నుండి జార్జియన్‌లోకి అనువదించగలిగానని ఆయన చెప్పారు. అనువదించడంతో నేను ఆనందించాను, ఆదివారం తన ముగింపు ప్రసంగంలో ఖలీఫతుల్ మసీహ్ మిమ్మల్ని ద్వేషంతో చూసే ఇతర ముస్లింల తప్పుడు ఆరోపణలను ఇస్లాం అందమైన బోధనలతో తిరస్కరించారని పేర్కొన్నారు, అది నాకు చాలా నచ్చింది. ఆపై బైఅత్ ప్రతిజ్ఞను చూడటం నన్ను చాలా ఆకట్టుకుంది. ఈ రోజుల్లో ఇస్లాం గురించి ప్రతికూల చిత్రం ప్రదర్శించ బడుతుందని చెబుతారు. ఇస్లాం అందమైన బోధనలను చూడాలనుకునే వారు సభలకు వచ్చి ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణాన్ని తన స్వంత కళ్ళతో గమనించ వచ్చును.

ఇదేవిధంగా, జెస్సికా గార్సియా కాల్ కాంగ్రెస్ సభ్యుడు శాన్ రికార్డో గారి భార్య. నేను గృహ హింస నిరోధక విభాగంలో పనిచేస్తున్నానని ఆమె చెప్పారు. ఖలీఫా తన ప్రసంగంలో మహిళలపై శారీరక హింసను మాత్రమే కాకుండా మహిళలపై భావోద్వేగ హింసను కూడా ప్రస్తావించారని తెలిసి నేను ఆశ్చర్యపోయాను. ఆమెకు ఒక ప్రశ్నకు సంపూర్ణ సమాధానం లభించలేదు, ఒక స్త్రీకి ఏదైనా జరిగితే, ఆమె ఎక్కడ సహాయం పొందగలదు? అప్పుడు వారు నన్ను కూడా అడిగారని ఆమె చెప్పింది. వారు జమాత్ వ్యవస్థ అని నేను వారికి చెప్పాను. ఖలీఫా వద్దకు రావచ్చును లేదా జమాఅత్ వ్యవస్థను ఆశ్రయించవచ్చుఅయను. అప్పుడు జమాఅత్ కూడా వారికి సహాయం చేస్తుంది, ఇతర మార్గాలను కూడా ఆమె అవలంభించగలదు. ఏదేమైనా, ఈ విషయాలన్నీ విన్నప్పుడు నేను ఉపశమనం పొందానని, వర్తమాన ఖలీఫా జమాఅత్ ప్రజలతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉన్నారని నాకు కూడా ఉ

పశమనం కలిగిందని ఆమె చెప్పింది. కొంతమంది మీరు అభ్యంతరాలు లేవనెత్తే కొన్ని విషయాలు చెప్పారని అంటున్నారు, ముఖ్యంగా కొట్టడం అనే ప్రశ్న ఉన్న చోట, దానికొక వివరణ ఉంది, ఇది ఒక సుదీర్ఘ ప్రత్యేక వ్యాసం, షరతులు ఎలాగూ పూర్తి కావు. ఈ షరతులు తీర్చబడితే, స్త్రీని కొట్టే ప్రశ్నకు సంబంధించినంతవరకు, ఈ షరతులు తీర్చబడే వరకు, ఆమెను కొట్టడానికి ఎటువంటి సందర్భం ఉండదు. ఇస్లాం బోధనను పాటించినచో ఇలా జరిగే అవకాశం చాలా వరకు తగ్గుతుంది.

స్వీడన్ నుండి ఇక్కడికి వచ్చిన ఒక అరబ్ మహిళ మాట్లాడుతూ, వార్షిక సభ మొత్తం కుటుంబాన్ని కలిగి ఉన్న పెద్ద ఇల్లు లాంటిదని చెప్పారు. స్వీడన్‌లో అరబ్ అహ్మదీలు చాలా తక్కువ మంది ఉన్నారు, అయితే అరబ్బులు వార్షిక సమావేశంలో అరబ్ టెంట్ పేరు విన్నప్పుడు, వారు ఒక వింతైన శాంతి, అనుబంధాన్ని అనుభవిస్తారు. ఇప్పుడు నేను ఇతర అరబ్ సోదరీమణులు, సోదరులను కలవడం చాలా సంతోషంగా ఉంది, అది నాపై గొప్ప ప్రభావాన్ని చూపింది. నేను ఈ కాలపు ఖలీఫాను కలిశాను, అది కూడా మంచి ప్రభావాన్ని చూపింది. పాల్గొన్న మొత్తం అతిథుల హృదయాలను తెరిచి, అహ్మదీయత్, నిజమైన ఇస్లాంను అర్థం చేసుకుని, ఆ కాలపు ఇమామ్ అనుచరులుగా మారుటకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహించుగాక! కొత్త అనుచరులు కూడా విశ్వాసం మరియు నిజాయితీలో పెరుగుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! అదేవిధంగా, ప్రతి అహ్మదీకి సభలలో వారు చూసిన, విన్న దానిని ఆచరించే సామర్థ్యాన్ని, దానిని వారి జీవితాల్లో భాగంగా చేసుకునే సామర్థ్యాన్ని, ప్రపంచం కంటే మతానికి ప్రాధాన్యతనిచ్చే సామర్థ్యాన్ని అల్లాహ్ ప్రసాదించుగాక. ఈ స్ఫూర్తి ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి. ప్రతి అహ్మదీ ఎల్లప్పుడూ సభల శుభాలను పొందుదురుగాక. వారు తమను తాము, వారి వాతావరణాన్ని మెరుగుపరచుకోవడానికి కూడా కృషి చేయుదురుగాక!.

దీని గురించి పత్రికా నివేదికను కూడా సంక్షిప్తంగా ప్రస్తావింతును. ఇటాలియన్ ప్రెస్ కవరేజ్‌లో నివేదికలు ప్రచురించబడ్డాయి. ఈ వార్షిక సభల కొన్ని ముఖ్యమైన సెషన్‌లను యూరోపియన్ పార్లమెంట్ అధికారిక సంస్థ అయిన యూరోపియన్ కమ్యూనికేషన్ న్యూస్ ఏజెన్సీ ప్రత్యక్ష ప్రసారం చేసి ప్రచురించిందని చెప్పారు. ఇప్పటివరకు, సభ గురించి నివేదికలు అరవై వార్తాపత్రికలలో, ఇతర వార్తా సంస్థలలో ప్రచురించ బడ్డాయి. ఆన్‌లైన్ ఇన్ఫ్లుయెన్సర్లు కూడా ఒక నా సందేశాన్ని ఇచ్చారు. ఇటలీకి చెందిన ఇద్దరు జర్నలిస్టులు పాల్గొన్నారు. వారి సోషల్ మీడియాలో దాదాపు అర మిలియన్ మంది అనుచరులను కలిగి ఉన్నారు. జమాఅత్ సానుకూల నివేదికను ఇచ్చారు.

జమాఅత్ ప్రెస్, మీడియా విభాగం చేసిన పనిని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దాదాపు 50 మిలియన్ల మంది చూశారు. దాదాపు 49 వెబ్‌సైట్‌లు ఉన్నాయి. ప్రింట్ మీడియా, అంటే వార్తాపత్రికలు, పదిహేడు కథనాలను ప్రచురించాయి, 20 మిలియన్ల మంది చదివారు. 25కు కార్యక్రమాలు రేడియోలో ప్రసారం చేయబడ్డాయి, వాటిలో 24 ప్రసారం చేయబడ్డాయి. సభ 65కు కార్యక్రమాలలో ప్రసారం చేయబడింది. శ్రోతల సంఖ్య 20 మిలియన్లు. సభను టీవీలో ప్రసారం చేశారు. టీవీ ఛానెల్‌లను దాదాపు 5 మిలియన్ల మంది చూసే వారున్నారు. ఇదేవిధంగా, మీడియా సంస్థలు, జర్నలిస్టులు, ప్రజా ప్రముఖులు సోషల్ మీడియాలో దీని గురించి చాలా రాశారు. ఈ వార్త సోషల్ మీడియా ద్వారా పద్నాలుగు మిలియన్ల మందికి చేరింది.

అల్లాహ్ దయవల్ల, మనం వారందరినీ కలిపితే, ఈ వార్త దాదాపు 100 మిలియన్ల మందికి చేరింది. ప్రసిద్ధ మీడియా సంస్థలు ఐ.టి.వి. ఉంది ఎల్.బి.సి. ఉంది. ది టైమ్స్ ఉంది. ది గార్డియన్ టెలిగ్రాఫ్, డైలీ మెయిల్, ఇండిపెండెంట్ బి.బి.సి., అల్ అరబి ట్వంటీ వన్, డైలీ ఎక్స్‌ప్రెస్ లండన్ ఈవినింగ్ స్టాండర్డ్, న్యూ అరబ్ ఉన్నాయి. వార్తలను అందుకున్న అనేక ఇతర మీడియా సంస్థలు కూడా ఉన్నాయి.

నా ప్రసంగాలు ఎమ్.టి.ఏ. ఆఫ్రికా ద్వారా వివిధ ఛానెళ్లలో ప్రసారం చేయబడ్డాయి. యాభై మందికి పైగా సభ్యులు వార్షిక సభల ప్రసారాన్ని చూసిన తర్వాత బైఅత్ ప్రమాణం చేశారు. వార్షిక సభ ఇరవై రెండు జాతీయ, ప్రాంతీయ టీవీ ఛానెళ్లలో ప్రసారం చేయబడింది. 304 గంటల ప్రసారాలు అరవై ఐదు మిలియన్ల మందికి చేరాయి. సభకు సంబంధించిన విభిన్న నివేదికలు రేడియో స్టేషన్లలో తొంభై ఒక్క ప్రసారం చేయబడ్డాయి. ఈ మూలం ద్వారా సందేశం 16 మిలియన్లకు చేరుకుంది. మీడియా సంస్థలు 47 నివేదికలు వివిధ ఇతర వనరుల ద్వారా ప్రసారం చేయబడిందని, సందేశం 150 మిలియన్లకు చేరుకుందని వారు చెప్పారు.

మాలి ప్రాంతానికి చెందిన చుమల్లిఫ్ సభ మూడవ రోజు ఒక ఆధ్యాత్మిక దృశ్యాన్ని చూశారని ఎమ్.టి.ఏ. ఆఫ్రికా అభిప్రాయపడింది. ఉదయం భారీ వర్షం పడుతోందని వారు అంటున్నారు. ఈ రోజు మసీదుకు ఎవరూ రాలేరని అనిపించింది, కానీ ప్రపంచ బైఅత్ ప్రతిజ్ఞకు కొద్దిసేపటి ముందు, క్రొత్తగా బైఅత్ చేసిన కొంతమంది స్నేహితులు, వర్షంలో కాలినడకన లేదా సైకిల్‌పై మసీదుకు చేరుకున్నారని వారు చెప్పారు. వారు పూర్తిగా తడిసిపోయారు. కాబట్టి మీరు ఇంట్లో కూర్చుని రేడియోలో వినగలిగే అవకాశమున్నను వర్షంలో ఎందుకు వచ్చారని ముబల్లిఘ్ వారితో చెప్పారు, అప్పుడొక కొత్త అహ్మదీ ఇట్లు సమాధానం ఇచ్చాడు. మేము ఇంట్లో కూర్చుని వినే అవకాశం ఉండెను, కానీ ఈ కాలపు ఖలీఫాను మన కళ్ళతో చూడలేకపోయేవారం. వారిని నేరుగా చూసే ఆనందమే వేరు. ప్రపంచ బైఅత్ ప్రతిజ్ఞ కాంతి అనుగ్రహాలను కోల్పోవాలని నేను కోరుకో లేదు, కాబట్టి నేను వర్షంలో తడిసినా మసీదుకు వచ్చాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారందరి విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని పెంచుతూనే ఉండుగాక.

జుమా ప్రార్థన తర్వాత, నేను ఒక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ ఆచరించింతును. ఇది గాజాకు చెందిన గౌరవనీయులైన అబ్దుల్ కరీం జమాల్ యూదే గారిది. కొన్ని రోజుల క్రితం ఆయన ఇజ్రాయెల్ సైన్యం కాల్పుల్లో అమరులయ్యారు. ఇన్నా లిల్లాహి వఇన్నాఇలైహి రాజిఊన్. మృతుడి సోదరులు ఇట్లు తెలిపిరి. ఆయనకు నలభై ఐదు సంవత్సరాలు, వివాహితుడు, నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడికి పదహారు సంవత్సరాలు, చిన్నవాడికి రెండున్నర సంవత్సరాలు. అతను గాజాలోని జమాలియా ప్రాంతంలో నివసించేవారు. అతను సంప్రదాయవాద ముస్లిం కుటుంబంలో పెరిగాడు. పదకొండవ తరగతి తర్వాత, ఇంటి ఖర్చులలో తన తండ్రికి సహాయం చేయడానికి అతను తన తండ్రితో కలిసి నిర్మాణ పనులలో పాల్గొన్నాడు. అతనికి పదకొండు మంది తోబుట్టువులు ఉన్నారు, వారిలో అతను రెండవవాడు. తరువాత అతను ఒక మెటల్ వర్క్‌షాప్‌ను కూడా ప్రారంభించాడు, ఈ దాడి సమయంలో ఇజ్రాయెల్ దాడి ద్వారా ఆ వర్క్ షాప్ ధ్వంసం చేయబడింది. 2013లో, అతను తన సోదరుడి ద్వారా జమాత్‌తో పరిచయం పొందాడు. ఆ సమయంలో, అతను బైఅత్ ప్రతిజ్ఞ కూడా చేశాడు. అతను జమాఅత్‌తో నిరంతరం సంప్రదింపులు కలిగి ఉన్నాడు, చాలా చురుకైన మరియు నిజాయితీపరుడు. ఆ జమాఅత్‌తో ఆయనకున్న అనుబంధం కారణంగా, గాజా భద్రతా సంస్థలు ఆయనను అనేకసార్లు ప్రశ్నించాయి. వివిధ రకాల దర్యాప్తులను ఎదుర్కొన్నారు, కానీ ఆయన తన అభిప్రాయాలను మార్చుకోలేదు. ఆయన ఆ జమాఅత్ నుండి వెనక్కి తగ్గలేదు, ఇ జమాఅత్‌తో సంబంధాలను కొనసాగించాడు.

2025లో, ఈ ఆక్రమిత సైన్యం అతని ఇంటిని కూల్చివేసింది. ఆ తర్వాత అతను అద్దె ఇంట్లో నివసించడం ప్రారంభించాడు. ఆ తర్వాత, గాజా పట్టీలో ఇటీవల కరువు వచ్చిన తర్వాత, మరణించిన వ్యక్తి సహాయ వస్తువుల పంపిణీ కేంద్రానికి వెళ్ళాడు, ఒక సైనికుడు పిండి మొదలైన సహాయ వస్తువులను లోపలికి అనుమతించాడు, అక్కడ ఒక జనసమూహం గుమిగూడింది. అప్పుడు, ఈ ప్రజలు ఇజ్రాయెల్ సైన్యం సమీపంలోని అనేక ప్రాంతాలకు చేరుకున్నారు, అక్కడ జనసమూహం ఉన్నప్పుడు, ఇజ్రాయెల్ సైన్యం నిరాయుధులైన ప్రజలపై భారీ కాల్పులు జరిపింది, అందుకే నా సోదరుడి దగ్గర ఉన్న వ్యక్తి గాయపడ్డాడని, నా సోదరుడు అతనికి సహాయం చేయడానికి ప్రయత్నించాడని చెబుతారు, కానీ అదే సమయంలో, ఒక బుల్లెట్ నా సోదరుడి ఛాతీలోకి తగిలి, అతను అక్కడికక్కడే మరణించాడని చెబుతారు. గాయపడిన వ్యక్తికి నా సోదరుడు సహాయం చేసి అమరుడైనాడు. ఆ క్షతగాత్రుడు ఇట్లు తెలిపెను. అమరవీరుడయ్యే ముందు మూడుసార్లు కలిమాను పఠించాడని మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మరియు ప్రవక్తల సున్నత్‌లో మరణించాడు. సయ్యిదునా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) మతాన్ని, ఇమామ్ మహ్దీ పట్ల విధేయతను పాటిస్తూ మరణించాడనే వాస్తవం మాకు ఓదార్పునిచ్చింది. అల్లాహ్ దయవల్ల అతను నిజాయితీపరుడు, సత్యవంతుడు.

డాక్టర్ హఫీజ్ సాహిబ్ హ్యూమానిటీ ఫస్ట్ యు.కె.కి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. నవంబర్ 2021లో, హ్యూమానిటీ ఫస్ట్ సమ్మేళన సందర్శనలో భాగంగా గాజాకు వెళ్ళినప్పుడు, అక్కడ అబ్దుల్ కరీం సాహిబ్‌ను కలిశానని ఆయన చెప్పారు. నేను ఆయనను చాలా నిజాయితీపరుడైన, అంకితభావం కలిగిన అహ్మదీ ముస్లింగా చూశాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయన స్థాయిని పెంచి, ఆయన పిల్లలను తన రక్షణలో ఉంచుకొనుగాకా!.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

### ప్రపంచ శాంతి స్థాపన (గత సంచిక తరువాత)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేపట్టిన 14వ కార్యము ఏమనగా, ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేసిరి. అందు కొరకు వారు ఈ క్రింది కొన్ని విధానాలను సూచించిరి.

1). ప్రపంచములో అశాంతి గల మూల కారణం ప్రజలు పరస్పరం తమ ధార్మిక గురువులను దూషించుకోవడం. ఒక ధర్మపు ప్రత్యేకతలను, విశిష్టతలను మరొక ధర్మము వారు అంగీకరించక పోవడం. వాస్తవానికి సర్వ లోకాల సంరక్షుడైన ఆ సృష్టి కర్త కేవలం ఒకే ఒక ధర్మమును మార్గ దర్శనం కొరకు ఎంచుకొని, మిగిలిన ధర్మాలను వదిలి పెట్టినాడనే విషయమును ఎవరి మనస్సు కూడ అంగీకరించదు. మనస్సు అంగీకరించక పోయిన కూడ పై ఆలోచనే అందరిలో వ్యాపించినది. ఫలితముగా ఎన్నో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి, అట్టి పరిస్థితులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచపు అన్ని ధర్మాలలో ప్రవక్తలు అవతరించారని, ప్రపంచము ముందు ఒక నిదర్శనాన్ని బహిరంగముగా చూపించెను. ఈ విధముగా వారు అలైహిస్సలాం ప్రపంచము నుండి అశాంతిని దూరం చేయుటకు విత్తనం నాటిరి.

2). మరి కొందరు మాత్రం వారి అవతార పురుషుడు వచ్చిన తరువాతనే ప్రపంచమునకు మార్గదర్శనపు ద్వారములు తెరుచుకున్నాయని, వారి అవతార పురుషుడు రాక ముందు ప్రపంచములో మార్గ దర్శనపు ద్వారములు తెరుచుకోలేదని ప్రచారం చేసుకోసాగిరి. క్రైస్తవుల దృష్టిలో కేవలం మార్గదర్శనం ఏసు క్రీస్తు రాకతోనే ప్రారంభమైనదని భావించేవారు.

3). కొందరు మాత్రం మోక్షము కేవలం వారి ధర్మము వారికే ప్రత్యేకమని, కాని కొన్ని ఇతర జాతులలోని ప్రత్యేకత గల వారికి, వారి ప్రత్యేకతల వలన మోక్షము లభిస్తుందని, అందుకు వారు చాలా శ్రమించాలనే అభిమతమును కల్గి యున్నారు. సనాతన్ ధర్మము వారి అభిమతము కూడ ఇలానే ఉండును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ విషయంలో స్పష్టముగా వివరించినను ముస్లింలు మాత్రం తమ అభిప్రాయాలను అందుకు అనుగుణంగా మార్చుకోలేక పోయారు.

ఇలాంటి అభిప్రాయాలను కల్గి యుండడం వలన అనేక జాతుల వారిలో సంధి కుదరడం లేదు. అంతేగాకా మొండిపట్టుతో కూర్చొని కేవలం మా ధర్మస్థులే మోక్షమును పొందెదరు, ఇతర ధార్మికులెవరు కూడ మోక్షమును పొందలేరని వాదించుకోసాగిరి. మరి కొందరు ఇతర ధర్మాల వారి అవతార పురుషులను గౌరవించేవారు, కాని అవతార పురుషులుగా కాకుండా కేవలం వారి వివేకం, విజ్ఞత, అభివృద్ధి చెందిన విధానం వలన. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన తరువాత ఈ విధానాన్నే మార్చి వేసిరి.

➢. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూర్యుడిని, సూర్యుని కిరణాలను, నీటిని, దాని ప్రభావమును వీక్షించి ఇట్లు తెల్పిరి: ఏ సృష్టికర్త వీటినన్నింటిని మానవులందరికి సమానముగా ప్రయోజనం పొందే అవకాశమును కల్పించినప్పుడు, మార్గదర్శనం పొందు విషయంలో ఎందుకు పక్షపాత ధోరణి అవలంభించును?. ఈ సిద్ధాంతము ప్రకారము అన్ని ధర్మాలలో ప్రవక్తలు అవతరించి ఉండాలి. అందుకే వారు అలైహిస్సలాం శ్రీ కృష్ణుడిని కూడ ప్రవక్తగా స్వీకరించిరి. వారు అలైహిస్సలాం శ్రీ కృష్ణుడిని కేవలం వారి ఘనత వలన స్వీకరించలేదు. కేవలం వారు అలైహిస్సలాం దేవుని లక్షణాలను శ్రద్ధగా పరిశీలించిన పిదప సర్వ లోకాల సంరక్షకుడు హిందువులకు మార్గదర్శనం చూపకుండా ఏ విధముగా మర్చిపోగలడు.

➢. రెండవది, వారు అలైహిస్సలాం మానవుని స్వభావంను, అతని శక్తులను గూర్చి కూలంకుశంగా అధ్యాయణం చేసిరి. ఈ ముత్యం వృధా చేయబడదని నిర్భయముగా తెల్పిరి. దేవుడు తప్పక స్వీకరించును. వారికి వెలుగును ప్రసాదించే మార్గములను కూడ చూపునని ప్రపంచము ముందు ప్రకటించిరి.

మొత్తానికి వారి ఆలోచనలు భిన్నమైనవేమి కావు. వారి ఆలోచన కేవలం కొంత మందిపై అధికారం చెలాయించాలనే ఆలోచన కాదు. ఆ ఆలోచన అల్లాహ్ తాలా వైభమును, అతని శక్తి సామర్థ్యములు, అతని పవిత్రతకు చిహ్నాలు.

ప్రస్తుతం సంధికి పునాది పడినది. ఏ హిందువైన ఒకవేళ ఇస్లాంను స్వీకరించినచో వారు తమ అవతారులపై ఆరోపణలు చేయవలసిన అవసరము ఏమియు ఉండదు. ఎందుకగా ఇస్లాం కూడ వారిని అవతార పురుషులుగానే భావిస్తుంది. వారు ఇస్లాంను స్వీకరించినందున ఈ సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోవలసి వచ్చును.

➢. ప్రపంచ శాంతి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిరి. అదిఏమనగా ప్రతి ధర్మము వారు తమ తమ ధర్మాల విశిష్టతలను ఇతరులకు తెలియజేసుకోవాలి. అంతేగాని ఇతర ధర్మాలపై ఆరోపణలు చేయకూడదు. ఎందుకనగా ఇతర ధర్మాల లోపాలను ఎత్తి చూపినంత మాత్రమున వారి ధర్మము సత్యమైనదని తెలియదు. పైగా ఇతర ధర్మాల వారిలో ఉద్రేకము, శత్రుత్వం వంటివి ప్రారంభమగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచ శాంతి కొరకు చేపట్టిన మూడవ కార్యము ఏమనగా, దేశ అభివృద్ధి అల్లరులు, గొడవలు చెలరేగినచో సక్రమముగా జరుగదు, అందుకే దేశ పురోగతి కొరకు సంధి, శాంతి సామరస్యాల ద్వారా ప్రభుత్వానికి సహాయమును అందించుచూ దేశ అభివృద్ధికి పాటు పడాలి. సహాయము అనగా వారికి వత్తాసు పలకడం కాదు. వత్తాసు పలకడం, సహాయం చేయడం రెండు వేరు వేరు అంశాలు. ఈ అంశంను వివేకం, విజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరు దీని వాస్తవము ఖచ్చితమగా అర్థము చేసుకోగలరు. బహుమానముల రూపంలో ఇచ్చి పుచ్చుకోవడం వంటివి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయును. బహుమానాలు మనవున్ని బానిసగా చేసినచో, సహాయం మాత్రము కేవలం స్వతంత్రము వైపు తీసుకెళ్ళుతుంది.

### పరలోక జీవితంను గూర్చిగల ఆలోచనలలో సంస్కరణలు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేపట్టిన 15వ కార్యము ప్రతిఫలములు, శిక్షలను మరియు ఇతర విషయాలలో గల తప్పుడు ఆలోచనలను సంస్కరించి ఒక పరిశోధనాత్మక ఫలితమును ప్రపంచము ముందు ప్రవేశ పెట్టిరి. ఈ ఆలోచనల కన్న మరో ఉన్నతమైన ఆలోచనలు గలవని ఏ వివేక వంతుడు కూడ అంగీకరించడు. వారి అలైహిస్సలాం అవతరణకు పూర్వం వివిధ ధర్మాలలో చిత్ర విచిత్రమైన ఫలితాలు, శిక్షలు ఉండేవి. వాటి కారణముగా ప్రపంచము వాటి పట్ల శ్రద్ధ చూపించడమే మరచిపోయినది. పరలోక జీవితమును కేవలం ఒక భ్రమగా భావించుచుండిరి. పరలోక జీవితమును గూర్చి అనేకులు అనేక రకాల సిద్ధాంతాలను కల్గి యుండిరి.

1). కొందరు మోక్షమును కేవలం ఒక భ్రాంతివలే స్వీకరించెదరు. బుద్ధులు స్వీకరించినట్లు.

2). మరి కొందరు మోక్షమనగా దైవంలో లీనమైపోవడమని భావిస్తున్నారు. సనాతన ధర్మమునకు చెందిన వారు ఈ సిద్ధాంతమునే కల్గి యున్నారు.

3). మరి కొందరు మోక్షమనగా ఆత్మ శరీరం నుండి సంపూర్ణముగా విడిపోవడంగా తెల్పుకుంటారు. జైనీలు ఈ సిద్ధాంతాలనే కల్గిగయున్నారు.

4). మరి కొందరు మోక్షము కేవలం తాత్కలిక మైనదని, విశ్వసించెదరు. ఉదా॥ ఆర్యులు ఈ విధముగానే ఆలోచించెదరు.

5). మరి కొందరు శిక్షను అనుభవించడం, ప్రతిఫలమునను పొందడం వంటివి ఆత్మకు చెందిన అంశాలుగా విశ్వసించెదరు.

7). మరి కొందరు పుణ్య, పాపముల ప్రతిఫలములు కేవలం శరీరానికి మాత్రమే ఉండునవి ప్రకటించుకొందురు.

8), మరి కొందరు నరకంలో విధించే శిక్షలు, స్వర్గములో గల బహుమానల వలే ఎల్లప్పుడు ఉండును.

కాని ఈ ఆలోచనలన్ని కేవలం ఆరోపణలతో కూడినవే. ఒకవేళ మానవునికి మోక్షమే లభించనప్పుడు మానవున్ని దేవుడు ఎందుకు పుట్టించాడు. వాస్తవానికి రాబోవు కాలంలో లభించే వస్తువులనుండి ప్రయోజనం పొందుటకే అల్లాహ్ తాలా మానవున్ని జన్మింపజేయును. కావున నిరాశే ఉన్నచో మరి ఎందుకు జీవితాన్ని ప్రసాదిస్తాడు?. అదే విధముగా దైవంలో లీనమవడమే మోక్షమైనచో, మరి ఫలితము ఏమి ఉండును. లీనం దైవంలో అయిన, మరొకరిలో అయిన ఒక సంపూర్ణ విశ్వాసుడుకి అది బహుమానం అనబడదు. ఒకవేళ శరీరము నుండి ఆత్మ వేరైనచో దానిని విముక్తిగా భావించినచో, ఆత్మలను శరీరంలో వేయవలసిన అవసరం ఎందుకు వచ్చినది?. ఏ ఉద్దేశములతో ఈ కాలంలో నూతన అన్వేషణలు కనుగొనబడుచున్నవి. అదే విధముగా పుణ్యఫలములు, పాప ఫలములు కేవలం ఆత్మకే అని భావించినచో అది పొరపాటు అవును. ఎందుకనగా మానవుడు బాహ్య శక్తులను కూడ తనలో లీనము చేసుకోవాలని కోరుకుంటాడు. అంతర్గతముగా, బాహ్యముగా కూడ తృప్తి చెందాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అదే విధముగా పుణ్య ఫలములు, పాప ఫలములు కేవలం శరీరమునకే లభించునని భావించువారు కూడ తప్పిదములో గలరు. మానవుడు కేవలం తినడం, త్రాగడం లాంటి అలక్ష్యమైన ఉద్దేశముల కోసం శాశ్వత జీవితం ఇస్తాడని భావించడం కూడ ఎలా సాధ్యమగును?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆలోచలనన్నింటిని రద్దు చేసిరి. ఈ క్రింద పేర్కొనబడిన వాస్తవాలను వారు వివరించిరి. మానవుని జీవిత లక్ష్యము కేవలం మోక్షము పొందడం కాదు, విజయము సాధించడం. మోక్షము యొక్క సరైన అర్థం కాపాడబడటం. మానవుని జీవిత లక్ష్యము విజయం సాధించడమే అయినచో, విజయములో లక్ష్యమును పొందుతారు గాని పోగొట్టుకోలేరు. దేనినైన పొందుటనే విజయము అనుకున్నప్పుడు, పరలోకములో కూడ ఈ లక్ష్యపు ఆలోచనలు ఉండవలెను. ఫలితముగా అక్కడ ఎక్కువగా పొందగలము. అందువలనే మరణం పొందిన తరువాత లభించు జీవితమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలుపబడెను.

**"వ యఅ మలు అర్ష రబ్బిక ఫౌకహుం యౌమ ఇజిం సమానియహ్"**

అనగా ఈ ప్రపంచములో కేవలం నాలుగు ప్రాథమిక గుణాలు మానవుని కోసం బహిర్గతమవుతాయి. కాని పరలోకములో సింహాసనము ఎనిమిది ప్రాథమిక గుణాలతో బహిర్గతమగును. అనగా ఈ ప్రపంచము కన్న అధికముగా పరలోకములో బ్రహ్మ తేజము అధికముగా బహిర్గతమగును.

## మస్జిద్‌ల యొక్క ప్రాముఖ్యత:-

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహుతాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2016లో మస్జిద్ ప్రారంభోత్సవ సందర్భంగా చేసిన ప్రసంగం.

---

"ఇన్నమా య ఆమురు మసాజిదల్లాహి మన్ ఆమన బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి వ అఖామ స్వలాత వ ఆత జ్జకాత  వలం యక్ష ఇల్లల్లాహ ఫఅసా ఉలాయిక అన్‌యకూను మినల్ ముహతదూన్". (తోబా: 18)

అహ్మదియ్య జమాఅత్  రిజైనాకు కూడ మస్జిద్ నిర్మించే అనుగ్రహము లభించినది. అల్ హందీలిల్లాహ్ చాలా అందమైన మస్జిద్ ఇది. మా షా అల్లాహ్. ప్రస్తుతం చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గల వారిని కల్పుకొని  ఇక్కడి జమాఅత్ సంఖ్య 160 మంది వరకు గలరు. మస్జిద్ ప్రాంగణములలో 400 మంది నమాజ్ చదువగలరు.  అవసరము ఉన్నచో  వరండాలో కూడ మరో 100 మంది నమాజ్ చదువగలరు. మొత్తానికి ఇప్పుడున్న సభ్యుల కన్న  మస్జిద్ పరిమాణం మూడు రెట్లు అధికముగా గలదు.

దీని ఖర్చులు కూడ స్థానిక జమాఅత్ చెల్లించినదని లేదా చెల్లించుటకు వాగ్దానం చేసినాదని నాకు తెల్పిరి. అంతేగాకా ఖర్చు అయిన మొత్తం నగదులోని మూడవ భాగమును  ఇద్దరు వ్యక్తులు చెల్లించుటకు  అంగీకరించిరి. వీరిలో ఒకరు మన కీ॥శే॥అమరుడైన డా॥ షంషుల్ హఖ్ షాహిద్ గారి శ్రీమతి గారు. నగదు అని నేను  ఎందుకు అన్నాను అనగా మస్జిద్  నిర్మాణం మొదలైనప్పుడు కాంట్రాక్టర్లను సంప్రదించగా వచ్చిన అతి తక్కువ టెండర్ 2.8 మిలియన్‌లదై యుండెను. వీటితో ఇతర ఖర్చులను కలుపుకొని 3.5 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేరుచుండెను. కాని మస్జిద్ నిర్మాణంనకు మొత్తం నగదు 1.6 మిలియన్ డాలర్లు మాత్రమే ఖర్చు అయినది. కాంట్రాక్టర్ల టెండర్ కంటే సగం నగదులోనే మస్జిద్ నిర్మాణం ఎలా పూర్తి అయినది? అని. ఒక ప్రాపంచికుడు ఈ విషయమును విని ఆశ్చర్యమునకు లోనగును.   నిస్సందేహముగా ఒక ప్రాపంచికుడు దీనిని అంచన వేయలేడు. ఎందుకనగా త్యాగము ఏమిటో వారికి తెలియదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ త్యాగముల  ప్రామాణికమును ఏ స్థాయికి చేరినదో అతను అంచన వేయలేడు.

ప్రాణం, ధనము, సమయమును త్యాగము చేయు ఉదాహరణలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లోనే మనకు  కనిపించును. ఈ స్వభావం ప్రతి అహ్మదియ్య జమాఅత్‌లో గలదు. పాకిస్తాన్ అహ్మదీయులైనను ప్రాణమును, ధనమును త్యాగములు చేయుదురు. ఆఫ్రికా అహ్మదీయుల వద్ద ధనము లేకున్నను సమయమును త్యాగము చేసి లేదా తమ వద్ద నున్న ప్రతి దానిని త్యాగము చేసి మస్జిద్‌ల నిర్మాణం కొరకు, జమాఅత్ పనుల కొరకు తమను తాము  సమర్పించు కొందురు. ఇండోనేషియా అహ్మదీయులైనను , యూరఫ్ అహ్మదీయులైనను, లేదా ఇక్కడి కెనడా నివాసులైన అహ్మదీయులు కూడ లేక ప్రపంచము నంతట ఉన్న అహ్మదీయులైనను  త్యాగము చేయుటకు అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించెను. ఎందుకనగా అల్లాహ్ తాలా అభిష్టమును పొందుటను వారు  తమ లక్ష్యముగా ఎంచుకొనిరి.

ఈ మస్జిద్ నిర్మాణంలో సగం కన్న అధికముగా నగదును మిగిల్చుకున్న విషయంను గూర్చి నాకు తెల్పిరి.  సిస్కాటౌన్‌కు చెందిన ముగ్గురు సోదరులు నిర్మాణ రంగములో యున్నారు. వారు ఉచితంగా తమ సేవలను  అందజేసినారు. ఈ విధముగా నగదు మిగిలినది. అదే విధముగా ఇతరులు కూడ స్వచ్ఛందముగా సేవలో పాల్గొన్నారు. కాంట్రాక్టర్లు అయిన ఈ సోదరులకు 4 వ కాంట్రాక్టర్ ద్వారా సహాయం లభించినది.  అతనిని బహుశా ఈ కార్యము కొరకే అల్లాహ్ తాలా ఇక్కడికి టొరాంటో నుండి పంపించి యుండెను.  టొరాంట్‌లో  వారి పని ముగిసినందున వారు ఇక్కడికి వచ్చిరి.  వీరందరు కలసి ఈ కార్యమును  పూర్తి చేసిరి.  ఇతర సేవలకు ఇక్కడి రిజైనా స్థానికులు, సిస్కాటౌన్, కెలిగిరి, ఎడ్ మిన్టన్, టొరాంటు నుండి కూడ వచ్చినారు. వీరిలో ఖుద్దామ్ (నవయువకులు). అన్సార్ (వృద్ధులు) కూడ యున్నారు.  ఏ ఏ విభాగములో జమాఅత్ నిపుణులు లేరో ఆయా విభాగములను వీడి మిగతా పనులన్ని ఈ కాంట్రాక్టర్లు మరియు సేవకులే చేసినారు. ప్రాపంచిక కాంట్రాక్టర్లు ఈ విషయమును ఆలోచించ లేరు. కాని వీరు మాత్రం తమ ధనమును, సమయమును లెక్క  చేయలేదు. స్త్రీలు కూడ ఈ సేవకులకు ఆహారమును ఏర్పాటు చేయడమే కాక, ధన త్యాగము చేసి ఈ మస్జిద్ నిర్మాణములో  వారు కూడ భాగస్వాములైరి. సుమారు 4వేల 5వందల గంటలు సేవకులు ఉచితంగా పని చేసినారని నాకు తెలుపడినది. కొందరు రోజుకు 8 గంటలు పనిచేయాలా? లేకా 5 రోజులు పనులు చేయాలా అని కూడ ఆలోచించలేదు.  నా అంచన ప్రకారం  ఎందరో రాత్రింభవళ్ళు కష్టపడి ఉంటారు. 7 రోజుల వరకు  వరసగా పని చేసి ఉండవచ్చును. సమయపు  కేటాయింపులు ఏమి లేకుండెను. నేను చెప్పినట్లు ఈ స్ఫూర్తి అల్లాహు తాలా కృపానుసారము అహ్మదీయులలో అన్ని చోట్ల కనిపించును. ఒక వైపు ముస్లింలు వరుసగా ప్రపంచములో అశాంతిని వ్యాపించుటలో నిమగ్నమై యుండగా, మరో వైపు అభివృద్ధి చెందిన, ప్రాపంచిక ప్రాధాన్యతలు పెరిగిన దేశములో నివసించుచూ కూడ అల్లాహ్ తాలా గృహము  కొరకు తమ ధనమును, సమయమును, అహ్మదీయ ముస్లిములు త్యాగము చేయుచున్నారు. ఎందుకనగా అల్లాహ్ తాలా గృహమును నిర్మించిన వారు స్వర్గములో గృహము తమ కొరకు నిర్మించు కొందురని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినారు.  ( సహీ బుఖారి,  కితాబుస్వలాతు, బాబ్ మన్ బునియ మస్జిద్,హదీస్ 450)

ఎందుకనగా ఈ కాలపు ఇమాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు తనను విశ్వసించు వారితో ఇట్లనిరి: ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుటకు ఇస్లాం స్వచ్ఛమైన, అందమైన చిత్రమును చూపించుటకు మస్జిద్ నిర్మించుము.

కావున ఈ మస్జిద్‌ల నిర్మాణంలో ఇంతగా ఎందుకు త్యాగము చేయవలెననగా ఎక్కడైతే మనము అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నిస్తామో అక్కడే ఇస్లాంను గూర్చి చెడు అభిప్రాయమును, తప్పుడు ఆలోచనలను, కల్పితాలను ప్రపంచీకుల నుండి దూరం చేయవలెను. అంతేగాకా ముస్లింల మస్జిద్‌లు. ఇస్లాం బోధనలను  ప్రపంచములో అల్లొకల్లోల వాతవరణమును సృష్టించేవి కావని, అవి ఇహ, పర లోకాల ప్రయోజనాలకు దోహద పడునని, అల్లాహ్ తాలా ప్రేమను, అతని హక్కులను చెల్లించుటకు  ఒక ఆధారముగా నిలుచునని, అల్లాహ్ తాలా ప్రాణకోటి హక్కులను చెల్లించుటకు కూడ మూలమవునని ప్రపంచానికి చాటి చెప్పాలి.

ఈ మస్జిద్ నిర్మాణం వలన కెనడా జమాఅత్ వారికి దక్కిన అరుదైన గౌరవం ఏమిటనగా వారు  స్వచ్ఛందముగా సేవలు అందించి జమాఅత్ ధనమును చాలా వరకు పొదుపు చేసినారు. ప్రపంచములో అనేక చోట్ల ఈ విధముగా సేవలందిస్తున్నప్పటికీ, ఇచట మాత్రం ఇలా మొదటి సారిగా జరిగినది. ఈ విధముగా త్యాగాలు చేయువారందరికి, వారు ఆర్థిక రూపంగా త్యాగము చేసినను, లేక సమయమును  త్యాగము చేసినను, మహిళలైనను, పురుషులైనను, చాలా వరకు ఆర్థిక త్యాగము చేసిన వారికి, చేయుటకు సిద్ధముగా ఉంటూ వాగ్దానాలు చేసినవారికి అల్లాహ్ తాలా ప్రతిఫలములు అందించును గాకా!.  వారి ధనములో, వారి సంతానంలో అనంతముగా శుభములు చేకూర్చును గాకా!.

ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన విషయ మేమిటనగా మస్జిద్ మన సంస్కరణకు దోహద పడడమే గాకుండా, మన ప్రచారానికి కూడ చాలా ముఖ్యము. అందుకే చిన్న చిన్న మస్జిద్‌లనైన నిర్మించుటకు ప్రయత్నించవలెనని, సాధారణంగా ప్రతి జమాఅత్‌లో  మస్జిద్‌ను నిర్మించుటకు  ప్రయత్నించవలెనని నేను కెనడా జమాఅత్ అధ్యక్షుల వారిని కోరడమైనది. అందుకు వారు కూడ స్పందిస్తూ మేము ఈ అంశంపైనే  ఒక ప్రణాళికను  రూపొందించాము, ఈ విధముగానే సేవా దృక్పథంతో ఎక్కువ సంఖ్యలో చిన్న చిన్న మస్జిద్‌లు నిర్మించుటకు ప్రయత్నిస్తున్నామని సమాధానము నిచ్చిరి. అయిన కూడ నేను వారికి తెల్పునది ఏమనగా చిన్న చిన్న

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

మస్జిద్‌లను నిర్మించాలనే ప్రణాళికను రూపొందించి నప్పటికి, అన్ని జమాఅత్‌లలో వెను వెంటనే మస్జిద్‌లు నిర్మించే వసతులు మన వద్ద లేనందున, మీరు ప్రారంభించిన సేవా దృక్పథంతో మస్జిద్‌లను నిర్మించే కార్యక్రమమును కొనసాగించుచూ సాధ్యమైనంత వరకు జమాఅత్ ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నించగలరు.

మస్జిద్ ప్రాముఖ్యతను తెలుపుచూ ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "మన జమాఅతుకు మస్జిద్‌లు చాలా అవసరమున్నవి. ఇది అల్లాహ్ గృహము. ఏ గ్రామము, నగరములో, మన మస్జిద్ నిర్మితమైనదో ఆ గ్రామము లేదా నగరపు జమఅతు ప్రగతికి పునాది పడినదని భావించుము. ఏదేని గ్రామము లేదా నగరములో ముస్లిములు తక్కువ యున్నచో, అక్కడ ఇస్లాం ప్రగతి చెందవలసినచో ఒక మస్జిద్‌ను నిర్మించవలెను. అనంతరం అల్లాహ్ స్వయముగ ముస్లిములను తీసుకవచ్చును. కాని నిబంధన ఏమిటనగా మస్జిద్ నిర్మానములో స్వచ్ఛమైన ఉద్దేశము ఉండవలెను". సదుద్దేశముతో మస్జిద్ నిర్మించు నియమము వుండాలి. "కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే దీనిని చేపట్టవలెను. స్వార్ధములు లేదా మరే ఉద్దేశము ఇందులో ఉండకూడదు. అప్పుడు అల్లాహ్ తాలా శుభము కలిగించును." (మల్ఫూజాత్ సంపుటి 7,పుట 119. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరికను పూర్తి చేయుటకు మనము ప్రయత్నించవలెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూదు అలైహి వసల్లం ప్రస్తావించిన నియమమును " స్వచ్ఛత ఉండవలెను" కూడ దృష్టి యందుంచుకోవలెను. కేవలం తాత్కాలిక ఉత్సాహము, ఉద్రేకము పనికిరాదు. అదే విధముగా అందమైన మస్జిద్ నిర్మాణము మాత్రమే దృష్టిలో యుండకూడదు. దాని ఉద్దేశములను కూడ పూర్తి చేయవలెను, కేవలం పేరు ప్రతిష్టల కోసం మాత్రమే మస్జిదు నిర్మించకూడదు. ఒక పోటీ కోసం ఇంత ధనము త్యాగము చేసినాము, తమ సమయము కేటాయించినాము అను ఉద్దేశము ఉండకూడదు. అల్లాహ్ కోసం మాత్రమే మస్జిద్ నిర్మించవలెను. నేను ముందే తెల్పినట్లు ఆ ముగ్గురు సోదరులు మరియు ఆ నాలుగవ కాంట్రాక్టర్ కలసి ఈ మస్జిద్ నిర్మాణంలో చాలా వరకు తమ వంతు కృషిని అందించిరి. నిన్ననే వారు నన్ను కలిసిరి. అల్లాహ్ తాలా వారికి సేవ చేయు భాగ్యము చేకూర్చినందుకు, వారికి పుణ్యము పొందు మార్గము లభించి నందుకు ఎంతో ఆనందమును వ్యక్త పర్చుచుండిరి. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి చాలా పెద్ద పెద్ద పనులు గల టెండర్లను చేజిక్కించెను. అల్లాహ్ తాలా అనుగ్రహించకుండా వదలిపెట్టడు. కొన్ని సందర్భాలలో అతడు త్వరగా ఫలితములను అందించును. మరి కొన్ని సందర్భాలలో ఆలస్యముగా ఫలితమును అందించును. ఆ ముగ్గురు సోదరులలో ఒకరైన మన్సూర్ గారు నాకు ఒక ఉత్తరము వ్రాసిరి. అందులో వారు ఒక వృత్తాంతమును వెల్లడించిరి. యూనివర్సిటీలో ప్రవేశం పొందిన ఒక విద్యార్థి ముందుగా మాతో పాటు మస్జిద్ నిర్మాణంలో సహాయంను అందించెను. ప్రారంభములో ఆ యువ విద్యార్థి సహాయం చేయుటకు నిరాకరించెను. కాని స్వప్నంలో మస్జిద్ నిర్మాణంలో కాంట్రాక్టర్లకు నీ సహాయం అవసరమున్నదని చూడగా, వెంటనే వారిని సంప్రదించి సహాయమును అందించుటకు ముందుకు వచ్చెను. ఆ సమయంలో ఆర్థిక ఇబ్బందులు కూడ ఎదురైనాయి. ఇంట్లో వారి శ్రీమతి ఇల్లు గడుపుటకు కూడ కష్టముగా ఉన్నదని తెల్పినది. కాని అల్లాహ్ తాలా ఏ విధముగా వారికి ఆర్థిక సహాయం చేసినాడనగా, ఒక రోజు ఆదాయ పన్నుల శాఖ వారు వచ్చి మీరు ఎక్కువ పన్ను చెల్లించినారని తెల్పుచూ, వారికి ఆ పన్ను ధనమును తిరిగి ఇచ్చిరి. అంతేగాకా బాలల సంరక్షణ విభాగం వారు కూడ కొంత ధనమును తిరిగి ఇచ్చిరి. ఈ విధముగా వారికి 13 నుండి 14 వేల డాలర్ల వరకు ఆర్థిక సహాయం చేకూరినది. సంకల్పము స్వచ్ఛమైనదైనచో అల్లాహ్ తాలా తప్పక వారికి అనుగ్రహించును.

ఆఫ్రికాలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహంతో కొందరు పెద్ద పెద్ద మస్జిద్‌లను నిర్మించి జమాఅత్‌కు అంకితం చేస్తున్నారు. నేను ఘూనాలో టమాలే పట్టణములో ఉన్న సమయంలో అచట మన జమాఅత్‌కు ఒక చిన్న మస్జిద్ ఉండేది. ప్లాస్టిక్‌తో నిర్మించినది. దాని పై భాగంలో, లోపలి భాగంలో సిమెంట్ చేసి పటిష్టము చేయుటకు ప్రయత్నించిరి. నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మొదటిసారి ఘూనా పర్యటణకు వెళ్ళినప్పుడు టమాలే ప్రాంతానికి కూడ వెళ్ళాను. అక్కడ నేను రెండంతస్తుల పెద్ద భవన రూపంలో మస్జిద్‌ను చూసాను. అది మీరు నిర్మించుకున్న ఈ మస్జిద్ కన్న మూడింతలు పెద్దది, దానికి తోడుగా జమాఅత్ కార్యాలయములను కూడ నిర్మించిరి. ఒక అహ్మదీయుడు ఆ ఖర్చునంత భరిస్తూ, నిర్మాణం చేపట్టినట్లు నాకు తెల్పిరి. ఇంత ఖర్చును భరించడం అతని శక్తికి మించినదని కూడ నాకు తెల్పిరి. ఈ నిర్మాణ ఖర్చును ఆ అహ్మదీ మూడు నుండి నాలుగు సంవత్సరాల వ్యవధిలో చెల్లించినాడు. మొత్తానికి అతడు ఈ కార్యమును నిర్వహించెదనని వాగ్దానము చేసి దానిని పూర్తి చేసెను. ఈ స్ఫూర్తి అహ్మదీయులందరిలో గలదు. ఆఫ్రికా దేశస్థులు సాధారణముగా పేదవారని, వారికి అత్యాశ ఉండునని అనేకులు భావిస్తుంటారు. కాని వారి వద్ద ధనము ఉన్నచో వారు త్యాగాల ప్రామాణికమును ఏర్పర్చుదురు. కాని చూడడానికి చాలా తక్కువ విషయాలే బయటకు వచ్చును. అన్ని చోట్ల మస్జిద్‌ను నిర్మించాలనే స్ఫూర్తి అందరికి ఉంటుంది. అందుకోసం వారు త్యాగాలు కూడ చేయుదరు.

పాకిస్తాన్‌లో మనము మస్జిద్‌లను నిర్మించలేము. కొన్ని సందర్భాలలో కొందరు చాలా ఆవేధనను వ్యక్తం చేస్తూ, మీరు దుఆ చేయండి మాకు మస్జిద్ నిర్మించాలనే కోరిక గలదని లేఖలు వ్రాస్తుంటారు. చట్టం వలన మస్జిద్‌ను నిర్మించలేక పోయినను, చివరికి ఒక ప్రాంగణమును నిర్మించినచో మేమందరం ఏకమై నమాజ్ సల్పుకొందుము. మినార్లు, గోపురాలు నిర్మించడం చాలా దూరమైన పని. సాధారణంగా మెహరాబ్‌ను కూడ మనము నిర్మించలేని పరిస్థితి. గది రూపంలో మెహరాబ్‌ను నిర్మిస్తారు. కొన్ని చోట్ల మనము కిబ్లా వైపు భవన నిర్మాణము కూడ చేయకూడదని ఆంక్షలు గలవు. కాని అల్లాహ్ తాలా ఇతర దేశాలలో అవకాశమును కల్పించినాడు. మన ఆలోచనలు, కోరికలను మించి అల్లాహ్ తాలా మనకు అవకాశంను కల్పించినాడు. మస్జిద్‌లను నిర్మించే భాగ్యమును అందించినాడు. కావున అల్లాహ్ తాలా ఈ అనుగ్రహములను చూసినచో మనలో కృతజ్ఞత స్ఫూర్తి పెరుగును. కావున ఇక్కడ ఉన్న వారందరు కూడ తమకు మస్జిద్ నిర్మించుకునే అవకాశంను కల్పించుకున్నందున అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు అధికముగా తెలుపవలెను. దైవ గృహమును అతడు మనకు అందించెను. దేవుని ఏకేశ్వరోపాసనం కొరకు కేంద్రికృతమైన గృహము. ఇది అల్లాహ్ తాలా గృహమే అయినను, అల్లాహ్ తాలా తన ప్రయోజనం కొరకు నిర్మించుకోలేదు. దాని ప్రయోజనం మస్జిద్‌నకు వచ్చేవారికి, వచ్చిన వారికి ఉండును. కావున ఇది మనపై అల్లాహ్ తాలా ఉపకారము. ఇందుకు మనము ఎంతగా కృతజ్ఞతలను తెల్పినను అవి చాలా తక్కువే అగును. మస్జిద్ నిర్మాణంపై కృతజ్ఞతలు తెలుపు విధానం మనకు అల్లాహ్ తాలా నేను పఠించిన ఈ సూక్తిలో తెలిపెను. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. అనువాధము ఏమిటనగా, " అల్లాహ్ తాలా గృహమును, అతనిని విశ్వసించేవారు, ప్రళయ కాలంను విశ్వసించేవారు మాత్రమే ఆవాసయోగ్యముగా తీర్చిదిద్దెదరు. నమాజ్‌ను సల్పెదరు, జకాత్ చెల్లించెదరు. అల్లాహ్ తాలాతో గాకా మరెవరికి భయపడరు. వీరు మార్గదర్శనం పొందుటకు అతి సమీపంలో ఉన్నారు."

అల్లాహ్ తాలాపై విశ్వాసము, పరలోక దినముపై విశ్వాసము కల్గియుండుట, విశ్వాసుడు, ముస్లిం అగుటకు ప్రాథమిక నిబంధన. కావున ఇవి తప్పని సరి. నమాజ్ సల్పుట కూడ తప్పని సరి అని అల్లాహ్ తాలా ఆదేశించెను. నమాజ్‌ను సల్పు విషయము ఏమిటి?. ఐదు పూటలు నిర్ణియిత సమయంలో సామూహిక నమాజ్ సల్పుటయే. నమాజ్‌ను సల్పటము లేదా నమాజ్‌ను నిలుపటమనగా సమూహికముగా నమాజ్‌లు సల్పటమే. అనంతరము జకాత్ విషయము గలదు. జకాత్ అనగా, తన ధనమును అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేసి శుద్ధి చేసుకొనుటయే. అహ్మదీయులు అల్లాహ్ తాలా కృపానుసారం ఈ త్యాగములో

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

చాలా ముందున్నారు. కాని నమాజ్ సల్పుట, సామూహిక నమాజ్ సల్పుటలో ప్రతి చోట అలసత్వం గలదు. వాస్తవానికి ఇది ప్రాథమిక విషయము, కావున ఇటువైపు శ్రద్ధ చూపవలెను.

జకాత్‌ను గూర్చి కూడ నేను స్పష్టముగా తెల్పుచున్నాను. ఒకటి ఇందులో సాధారణ జకాత్ గలదు. రూపాయలు బ్యాంక్‌లో ఉన్నను లేదా తన వద్ద ఉన్నను, ధనికుడైన ప్రతి వ్యక్తి కర్తవ్యము ఇది. ఒక పెద్ద నగదు సంవత్సరమంతయు ఒకరి వద్ద ఉన్నను, లేకా బంగారం, వెండి యున్నను వారందరిపై జకాత్ తప్పని సరి. కొందరు భూస్వాములపై జకాత్ విధి గావించబడినది. పెద్ద పెద్ద డెయిరి ఫామ్‌లు యున్న వారిపై జకాత్ విధిగావించినది. ఈ జకాత్‌లో స్త్రీ, పురుషులందరు అర్హులు. ఇందుకు తగిన ప్రామాణికము గలదు. దానిని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించినందున వారి కాలం నుండే ఈ జకాత్ విధానం కొనసాగుచున్నది. జకాత్‌ను గూర్చి నేను చెప్పదల్చిన మరో విషయం ఏమిటనగా దీనిని చెల్లించుటకు స్త్రీలు కూడ ప్రత్యేక శ్రద్ధను చూపవలెను. ఇక్కడికి వచ్చిన తరువాత అందరి ఆర్థిక స్థితిగతులు మెరుగు పడినందున, చాలా వరకు బంగారు ఆభరణాలను కల్గి యుండవచ్చును. పెద్ద వయస్కురాలు, చిన్న వయస్కురాలు అయిన స్త్రీలు పెద్ద పెద్ద బంగారపు కడియములను ధరించుండను నేను చూసినాను. నిస్సందేహముగా ధరించవచ్చును. ఇది సౌందర్యమునకు చిహ్నము. అల్లాహ్ తాలా దీనిని అనుమతించినాడు. కాని జకాత్ చెల్లించుట విధి గావించనైనది.

జకాత్‌ను చెల్లించుటలో, తమ ధనమును శుద్ధి చేసుకొనుటలో, అల్లాహ్ తాలా ధర్మమును వ్యాపింపజేయుటకు చెల్లించు ప్రతి చందాను అందుకు సంబంధించిన కార్య నిర్వాహణకై ఖర్చు చేయబడును. అల్లాహ్ తాలా భక్తుల హక్కులను చెల్లించుటకు ఖర్చు చేయబడును. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహము వలన కేవలం జమాఅత్ అహ్మదియ్యానే ధార్మిక ప్రచారం కొరకు ఖర్చు చేయుచున్నది. మస్జిద్‌లను నిర్మిస్తున్నది, మిషన్ హౌజ్‌లను నిర్మిస్తున్నది. ముభల్లిఘ్‌లను తయారు చేస్తున్నది. పాఠశాలలను, హాస్పటల్‌లను నిర్మిస్తున్నది.

మరల జకాత్ అంశం తదుపరి గల ఆదేశం, అల్లాహ్ తాలాతో కాకుండ మరెవరితో కూడ భయపడకూడదు. ఒకవేళ దేవుని భయం ఉన్నచో వారు అనేక చెడులనుండి తమను తాము రక్షించుకొందురు. ఈ దేశాలలో స్వాతంత్రము పేరున చాలా చెడులు వ్యాపించి ఉన్నాయి, వాటి నుండి కూడ తమను తాము రక్షించుకోవాలి. దైవభీతి హృదయంలో కలుగడం చాలా తప్పనిసరి. దేవునిపై గల భయమునే దైవభీతి అందురు. దైవభీతిని గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక సూక్తులు గలవు. అందులో అనేక రకాల ఆదేశాలు గలవు. కావున ఆ ఆదేశాలను మీరు ఆచరిస్తున్నచో దేవుని దృష్టిలో మీరు మార్గదర్శనం పొందువారిగా పరిగణించ బడుదురు. మస్జిద్ నిర్మాణ లక్ష్యమును పూర్తి చేసిన వారిలో లెక్కించబడుదురు. ఇదే సత్కార్యమనబడును. దీనినే విశ్వాసమందురు. విశ్వాస పటిష్టత అందురు. ఇవియే మస్జిద్ నిర్మాణ లక్ష్యమును పూర్తి చేసినవగును. దీనినే అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపడమందురు. లేనిచో కేవలం మస్జిద్‌ను నిర్మించామని ఆనందించడం, నమాజ్‌లలో అప్పుడప్పుడు పాల్గొనడం, అల్లాహ్ తాలా కన్న ప్రజలతోనే అధికముగా భయపడడం, ప్రపంచాన్ని సాధించాలనే ఆకాంక్ష, ధార్మికము, దాని సిద్ధాంతాలను మరచిపోవడం వంటివి జరిగినచో ఒక తాత్కాలిక పుణ్యమును ఆ వ్యక్తి పొందినను, అల్లాహ్ తాలా శాశ్వత అనుగ్రహముల నుండి దూరమగు వారగుదురు. కావున అల్లాహ్ తాలా తెలుపునది ఏమనగా విశ్వాసపరంగా పటిష్టముగా ఉంటూ, సత్కార్యములు చేయువారు మాత్రమే మస్జిద్‌లను ఆవాస యోగ్యముగా మార్చుదురు. కావున మస్జిద్‌లకు హాజరై వాటిని జనవాసములుగా మార్చుట జమాఅత్ పదవి దారులు, ఉప శాఖల పదవి దారులపై ప్రథమ బాధ్యతగా గలదు. జమాఅత్ ధనము, సమయమును త్యాగము చేసినందుకు శాశ్వత పుణ్యమును పొందుటకు పదవి దారులు, ప్రతి అహ్మదీ ప్రయత్నించి, ఇప్పుడు ఉన్న మీ సంఖ్య కన్న మూడు రెట్లు పెద్దగా ఉన్న మస్జిద్‌ను నమాజ్ సల్పు వారితో చిన్నవిగా చేయుము.

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

నమాజ్ సల్పువారు పెరిగినప్పుడు, జమాఅత్ సంఖ్య పెరిగినప్పుడు మస్జిద్‌లు చిన్నవిగా మారును. జమాఅత్ సంఖ్యను పెంచుటకు ప్రచారం చేయవలెను. ఇది అత్యంత ప్రాధాన్యత గల ఆంశం.

మస్జిద్ నిర్మాణంపై అల్లాహ్ తాలా కృతజ్ఞతలు ఏ విధముగా తెలుపవలెననగా, ఇస్లాం మరియు అహ్మదియ్యత్ సందేశమును మస్జిద్‌కు చుట్టు ప్రక్కల ఉన్న వారికి, చుట్టు ప్రక్కల గ్రామాల వారికి అందజేయుము. అంతేగాకా అల్లాహ్ తాలా ప్రాణకోటి హక్కులను నెరవేర్చుటకు ఎల్లవేళల ప్రయత్నించుము. వారి వద్దకు ఇస్లాం సందేశమును చేరవేయుట మన బాధ్యత. వారిని చెడు మార్గాల నుండి, దుష్కార్యముల నుండి విముక్తులను చేయుము. ప్రాపంచీకులకు వారి సృష్టి కర్తను గూర్చిన వివరాలు అందజేయవలసిన తక్షణ కర్తవ్యం మనపై గలదు. నేటి ప్రాపంచీకులలో అధికులు ప్రపంచ అభివృద్ధి, ప్రపంచ మెరుగులను వీక్షిస్తూ, ప్రపంచ సాధనలో లీనమై పోవడమునే తమ లక్ష్యముగా భావించుచున్నారు. కాని ఇది కేవలం తాత్కలిక వెలుగుల వెనుక గల గాఢ అంధకారములో చిక్కుకుంటున్న విషయమును వారు గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితులలోనే జమాఅత్ సభ్యులు వారికి ప్రకాశవంతమైన మార్గాన్ని చూపించుటకు ముందుకు రావలెను. వారు అనుసరిస్తున్న వెలుగు తాత్కలికమైనదని వారికి తెలియజేయండి. వాస్తవమైన వెలుగు చివరి వరకు వెలుగును నింపుతుంది, ఆ వెలుగు అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చినప్పుడు మాత్రమే లభించును. అతనిని ఆరాధించినప్పుడే ఇది సాధ్యమగును. స్వచ్ఛతతో ఆరాధనలు చేసినప్పుడు అది లభించును. ఈ స్థాయి మనకు ప్రపంచము కన్న అధికముగా పరలోక చింతన ఉన్నప్పుడే లభిస్తుంది. మనలను మనము సంస్కరించుకున్నప్పుడే మనము ఇతరులకు మార్గదర్శనం చేయగలము. మనకు మన పరలోక చింతన ఉన్నప్పుడే మనము ఇతరులకు వెలుగును చూపగలము. అప్పుడే మనము కేవలం ప్రేమాభిమానాల నినాదాలు చేయకుండా పరస్పర హక్కులను చెల్లించుకొను వారమగుదుము. తమ ఆరాధనల ప్రామాణికమును కూడ పెంచుకొను వారమగుదుము. అల్లాహ్ తాలా ప్రీతిని పొందు వారముగుదుము. అంతేగాకా అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మన ప్రేమాభిమానాల చెలిమలు ఉత్తేజం పొందినట్లే, అల్లాహ్ తాలా ప్రాణకోటి పట్ల కూడ మన ప్రేమాభిమానాల చెలిమలు ఉత్తేజం పొందును. దూరము నుండే మనలను చూస్తూ, మన నినాదాలను వింటున్న వారు తప్పక మన సమీపంనకు చేరుకొందురు. మన నుండి ఇస్లాం బోధనలను ఆలకించి తప్పక ప్రభావితం చెందురు. అప్పుడు వారు మీరు దూరం నుండి కనిపించినంత ఉత్తమముగా సమీపంనకు చేరుకున్న తరువాత కనిపించడం లేదని తమ భావాలను వ్యక్తపర్చురు. పరలోక స్వర్గమును పొందుటకు మనము మన ఆరాధనలతో, మన ఆచరణలతో ఈ ప్రపంచమునే స్వర్గసీమగా తయారు చేయవలెను. మీరు స్వర్గలోకపు తోటలో విహరించునప్పుడు అచట , భుజించుచూ, సేవించుచూ విహరించగలరని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. హజ్రత్ అబూహురైర (ర) ఆ సమావేశంలో ఉపస్థితులై ఉండిరి. అధిక ఉల్లేఖనములు వారి నుండే ప్రస్తావించబడినవి. వారు (ర) ఇట్లు తెల్పిరి, ఓ ప్రవక్త ! స్వర్గపు తోటలు ఎలా ఉండును? అని నేను ప్రశ్నించితిని. అందుకు సమాధానముగా స్వర్గపు తోటలు మస్జిద్‌లు అని సమాధానం ఇచ్చిరి. ఓ ప్రవక్త ! తోటలో భుజించడం, సేవించడం అనగా అర్థం ఏమిటి? అని నేను మరల ప్రశ్నించితిని. అందుకు "అల్లాహ్ తాలాను స్మరించుకోవడమని అనగా సుభహానల్లహ్, అల్ హంద్ లిల్లాహ్, లా ఇలాహ ఇల్లలాహు , అల్లాహ్ అక్బర్. వీటిని పదే పదే ఉచ్చరించడమే స్వర్గంలో భుజించడం, సేవించడం అని అందురని హుజూర్ (స) సమాధానం ఇచ్చిరి.

(సునన్ తిర్మిజి, అబువాబు దాఅవాత్ బాబ్ , హదీస్ 3509)

కావున నమాజ్‌లతో పాటు మస్జిద్‌లలో కూర్చొని దైవాన్ని సుత్తించిచూ, దైవ స్మరణలో లీనమై, దైవ ఘనతను కొనియాడటం ఈ ప్రపంచపు స్వర్గపు తోటల నుండి ఫలములను ఆరగించడం అనబడును. కావున ఈ విధముగా అల్లాహ్ తాలాను సుత్తించుచూ, అతనిని ఆరాధించుచూ ఉన్నచో వారు కేవలం పరలోక



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 25 SEP 2025, Issue No - 39

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

స్వర్గమును గూర్చి ఆలోచించకుండా అల్లాహ్ తాలా ఆదేశాలపై ఆచరిస్తూ, దేవుని దాసుల హక్కులను కూడ నెరవేర్చుటకు ప్రయత్నించెదరు. అంతేగాకా అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరించి తమ ఆచరణలను సంస్కరించు కొందురు.

కావున ఈ ప్రపంచములో స్వర్గపు ఫలములను ఆరగిస్తూ, ఇతరులకు ఆరగించుటకు ఇస్తూ, పరలోకములో దైవానుగ్రహమును పొందుటకు ప్రయత్నించు వారు చాలా అదృష్ట వంతులు. వీరు దైవభీతిని పొందు మార్గములో నడుచువారిగా పరిగణించ బడుదురు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన ఆదేశాలన్నింటిని ఆచరించుటకు దైవభీతి, పరిత్యాగము చాలా అవసరము. ఎందుకనగా దైవభీతి అన్ని రకాల చెడుల నుండి కాపాడుకొనుటకు కావలసిన శక్తిని అందిస్తుంది. సత్కార్యములన్నింటిని కొనసాగించుటకు ఉత్సాహంను నింపుతుంది. ఇంతగా ప్రత్యేక శ్రద్ధను చూపించుటకు గల కారణం అన్ని మార్గాలలో మానవుని సురక్షితమును చేకూర్చు మాధ్యమముగా మారును. అన్ని రకాల పీడనాల నుండి రక్షించుటకు రక్షణ కవచంలా మారును." అనగా పటిష్టమైన కోటగా మారును. ఒకవేళ మానవుడు దైవభీతి కల్గి యున్నచో షైతాన్ నుండి రక్షించబడును. " ఇతరులు మూర్ఖత్వమును ప్రదర్శించుచూ అనేక సమస్యలలో చిక్కుకొని తమ జీవితంను నాశనం చేసుకున్నట్లు ఒక దైవభీతి గల వ్యక్తి అనవసరపు, ప్రాణాపాయ స్థితిలో చిక్కకుండా రక్షించబడును."
(అయ్యామ్-ఏ- సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 342)

అందరు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, మీరు చూపిన త్యాగాల స్ఫూర్తిని దైవభీతితో ఇక ముందు కూడ కొనసాగించవలెను. అలా కానిచో ఇవి తాత్కాలిక త్యాగాలు అనబడును. నేను తెల్పినట్లు కృతజ్ఞతలు తెలుపడమనగా ప్రచారం చేయడం. కాని మస్జిద్ నిర్మించినచో మీలో అనేకుల దృష్టి మస్జిద్‌పై పడుతుంది. మస్జిద్‌ను చూడడానికి వచ్చిన వారి ఆసక్తి మీపై కలుగుతుంది. ఇక్కడున్న అహ్మదీయుల వైపు పడుతుంది. అప్పుడు అహ్మదీయుల ఆచరణలు, దైవభీతి ఇతరులకు మార్గదర్శనంనకు మూలమగును. కావున ఈ మస్జిద్ ఇక్కడవున్న అహ్మదీయులపై ఒక బాధ్యతను వేయుచున్నది. ఆ బాధ్యతను నెరవేర్చుటకు ప్రతి అహ్మదీయుడు ఒక ఆదర్శవంతుడిగా నిలువ వలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " మన జమాఅత్ సభ్యులు ఆధర్శముగా నిలుస్తూ ఉదాహరణగా నిలువ వలెను.... మన జమాఅత్‌లో చేరి చెడు ఆదర్శమును చూపుచూ, విశ్వస రహితముగా ఉన్నచో అట్టి వ్యక్తి దౌర్జన్యము చేసినవాడగును. ఎందుకనగా జమాఅత్‌ను అపనిందకు గురి చేయును. మమ్ములను కూడ నిందించుటకు కారకుడగును. చెడు ఆదర్శము వలన ఇతరులకు ద్వేషము ఏర్పడును. మంచి ఆదర్శముతో ప్రజలు ఆకర్షితులగుదురు. .... కొందరి నుండి మాకు ఉత్తరములు వస్తున్నవి. వారు ఇట్లు వ్రాయుచున్నారు. మేము ఇప్పటి వరకు మీ జమాఅత్‌లో చేరకున్నను మీ జమాఅత్‌లోని కొందరి వ్యక్తులను చూసి మీ జమాఅత్ బోధనలను చాలా ఉత్తమమైనవని నేను భావిస్తున్నాని తెల్పుచున్నారు.

అహ్మదీయులను చూసినప్పుడు ఇస్లాం బోధనలను ప్రేమానురాగలతో, శాంతి సామరస్యాలతో గలవని అర్థమవుచున్నదని నేడు కూడ అనేకులు నాకు లేఖలు వ్రాయుచున్నారు. మరి కొందరు నన్ను కలిసినప్పుడు వారి అభిప్రాయమును తెలుపుచుంటారు. అందుకే మీ నడవడికను సవ్యముగా కొనసాగించవలెను. ఆ బోధనలను అధికముగా వ్యాపింపజేయవలెను. వాటిని రాబోవు కాలంలో కూడ తమ ఆచరణలుగా మలచుకోవాడానికి ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " అల్లాహ్ తాలా మానవుని కర్మల చిట్టాను ప్రతి రోజు తయారు చేస్తుంటాడు". ప్రతి రోజు ఒక దినచర్య పుస్తకం తయారు చేయబడుతుంది. అందులో వారి కర్మలు వ్రాయబడుతుంటాయి. " కావున మానవుడు కూడ స్వయముగా తన కర్మల చిట్టాను తయారు చేసుకోవలెను." అల్లాహ్ తాలా సిద్ధము చేస్తుంటాడు, కాని మానవుడు కూడ సిద్ధం చేసుకోవలెను. ఒక విశ్వాసి తన స్థితిగతులను ఎల్లప్పుడు అధ్యాయనం చేసుకోవాలి. ప్రతి రోజు డైరి వ్రాస్తుండాలి. ఈ రోజు నేను సత్కార్యము చేసానా? లేదా దుష్కార్యము చేసానా? పరిశీలించుకోవాలి. మరల ఇట్లు తెల్పిరి: మానవుడు కూడ స్వయముగా తన కర్మల చిట్టాను తయారు చేసుకోవలెను. " సత్కార్యములో ఎంతవరకు అభివృద్ధి చెందానని, దానిని ఎప్పటిప్పుడు పరిశీలించుకోవలెను." కేవలం వ్రాయకూడదు, దానిని పరిశీలించుకోవాలి. " మానవుని క్రిందటి రోజు, నేటి రోజు సమానంగా ఉండకూడదు. సత్కార్యములో నిన్నటి రోజు,నేటి రోజు సమానంగా ఉన్నచో అతడు నష్టపోవును. ఒకవేళ మానవుడు కేవలం అల్లాహ్‌నే విశ్వసించి అతనిపైనే పూర్తి నమ్మకంను కల్గియున్నచో అతడు ఏనాడు వృధా కాడు. అతని ఒక్కని వలన లక్షల మంది రక్షించబడుదురు."
(మల్ఫూజాత్ సంపుటి 10 ,పుట 137-138, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున ప్రపంచమును వినాశనము నుండి రక్షించుట నేడు అహ్మదీయుల కర్తవ్యము. కాని మన అడుగులు ముందుకు పడుటయే ఇందుకు నిబంధన. వారిట్లు అనిరి. ఒక వ్యక్తి కొరకు కూడ లక్షల ప్రాణాలు రక్షించబడును. ప్రపంచమును రక్షించుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ప్రపంచము దేవున్ని మరచి పోవుచున్నందున ప్రపంచమును రక్షించుట మన బాధ్యత. ప్రవర్తనల పరముగా మెరుగైన కొందరు మా ప్రవర్తనలు ఉత్తమముగా ఉన్నవి, కావున ధర్మమును మనము ఎందుకు విశ్వసించాలని ప్రశ్నించెదరు. రోజువారి జీవితమును బట్టి ప్రవర్తనలు మంచిగానే ఉండవచ్చును. మర్యాధలు ఇచ్చిపుచ్చుకోవడం మెరుగ్గా ఉ ండును. ఎవరి హక్కులను ఉల్లంగించరు. కాని స్వాతంత్రము పేరున కొన్ని విధాల ప్రవర్తనలు కనుమరుగైనవి. చట్టము కూడ వారికి రక్షణ కల్పించుచున్నది. ప్రపంచము అల్లాహ్ తాలాను పూర్తిగా మరచిపోయినది. ఇటువంటి పరిస్థితిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన మనము మన విలువలను మరచిపోయి అల్లాహ్ తాలాను మరచి పోయి ఇస్లాం ప్రవర్తనలను మరచిపోయి, ప్రపంచము వెనుకపడినచో, ప్రపంచమును ఎవరు సంస్కరించెదరు. అనేక జాతులకు చెందిన ప్రజలు వచ్చి చేరుతారని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసినాడు. అవి తప్పక పూర్తి గావించబడును. కాని మనము దూరమైపోతాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లు నేడు కూడ ప్రతి అహ్మది తన బాధ్యతలను సరైన రీతిలో నిర్వర్తించుటకు, తన ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరము ఎంతైనా గలదు. మస్జిద్ నిర్మించినామని మాత్రమ ఆనందపడకూడదు. అల్లాహ్ తాలా ఆస్థానములో మ్రొకరిల్లు వారిని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం నీడన చేరువలో చేరువారి సంఖ్యను పెంచాలనే లక్ష్యము మనకుండ వలెను. మన అడుగులు ముందుకు పడనిదే ఇది సాధ్యము కాదు. మనలోని ప్రతి ఒక్కరు సొంత వారి కొరకు ఎదుటి వారి కొరకు ఆదర్శముగా నిలువవలెను. సొంతవారి, ఇతరుల హక్కులను చెల్లించవలెను కాని బాధ పెట్టు వారము కాకూడదు.

హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి, " తమ కొరకు, తమ సంతానం కొరకు, భార్య పిల్లల కొరకు, బంధువుల కొరకు, మా కొరకు కూడ కరుణమయులుగా మారవలెను. విమర్శించే అవకాశం వ్యతిరేకులకు ఇవ్వకూడదు."
(మల్ఫూజాత్ సంపూటి 10, పుట 138. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి ఈ బాధను మనలోని ప్రతి ఒక్కరు గుర్తించవలెను. జమాఅత్ ప్రతిష్ట కొరకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం మంచి నామము కొరకు తమ ఆదర్శములను చూపలెను. అల్లాహ్ తాలా ఇందుకు మనలను అనుగ్రహించు గాకా!. మన రాబోవు దినము నిన్నటి కన్న మెరుగు కావును గాకా! మన తల్లిదండ్రులు త్యాగాలు చేసి మస్జిద్‌లను నిర్మించి, ప్రచారములు చేసి, ధర్మముపై నిలవాలని పిల్లలకు బోధించిరో, నిజమైన ధనమును వారి కొరకు వీడిరో దానిని మన పిల్లలు అర్థం చేసుకొనుగురు గాకా!. అనంతరం భావి తరాలు వారి తరువాత వచ్చేవారిలో ఈ భావాలను నెలకొల్పుదురు గాకా!. ఈ పరంపర ఇలాగే కొనసాగు గాకా!. అల్లాహ్ తాలా శుభములను మన భావి తరాలు కూడ పొందుదురు గాకా!. అల్లాహ్ తాలా ఇలాగే చేయును గాకా!. (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz